# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 8 ఆగస్టు 2026


# అధికారుల సమన్వయంతో పని చేయాలి

**ప్రజల అవసరాలకు అనుగుణంగా శాఖల వారీగా కార్యాచరణ రూపొందించాలి**

**మంథని మండల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



**మంథని ఆగస్టు 7 (నినాదం) :** అధికారులు సమన్వయంతో పని చేయాలని మండలంలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంథని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన వ్యవసాయం, వైద్యం, విద్య, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఐసీడీఎస్, విద్యుత్, ఉద్యానవనం, రవాణా, నీటిపారుదల, ఆర్ అండ్ బీ తదితర శాఖల అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీబీజీ–రామ్‌జీ పథకం కింద చేపడు తున్న జలసిరి కార్యక్రమం, ఇంకుడు గుంతలు, పంటకుంటలు, ఇతర సహజ వనరుల అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, రైతులకు క్షేత్రస్థా యిలో సాంకేతిక సలహాలు అందించాలని తెలిపారు. యూరియా పంపిణీ పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షించడంతో పాటు సేంద్రియ సాగు విధానాలపై రైతులను మరింతగా ప్రోత్సహించా లని సూచించారు. మిషన్ భగీరథ పరిధిలో నీటి సరఫరా వ్యవస్థలో ఉన్న సమస్యలను గ్రామాల వారీగా గుర్తించి, శాశ్వత పరిష్కారాల కోసం సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా ఎక్కడా నిలిచిపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్యాధికారికి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో విద్యుత్ అంతరాయాలు తగ్గించేలా నిర్వహణ పనులు చేపట్టాలని, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను ఆలస్యం చేయకుండా మరమ్మతు చేయడం లేదా అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. సమా వేశంలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను శాఖల అధికారులు కేవలం నమోదు చేయడానికే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో అధికా రులు తరచూ పర్యటించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలపై మరింత విశ్వాసం కల్పించవచ్చని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి పూర్ణచందర్ EE గ్రిడ్, గ్రావీజ చైర్మన్ – కుడుదుల వెంకన్న, పీఏసీఎస్ పర్సన్ ఇంచార్జి – కోత శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సలహా మండలి సభ్యుడు – శశిభూషణ్ కాశే, RTA సభ్యుడు – మంథని సురేష్, ఎంపీడీవో శ్రీజ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలతో టీచర్ల నిరసన

**పీఆర్సీ అమలు, ప్రభుత్వ బడుల మూసివేత నిలిపివేయాలని డిమాండ్**



**భీమదేవరపల్లి, ఆగస్టు 7 (నినాదం):** పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలు, బిల్లులు విడుదల చేయాలని, ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ప్రభుత్వ బడుల మూసివేత ఆలోచనలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్టు 12, 13న మండల కేంద్రాల్లో వినతిపత్రాలు, 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న ఇందిరాపార్క్‌లో మహాధర్నా, అనంతరం చలో అసెంబ్లీ చేపడతామని హెచ్చరించారు.

## పత్తిపాకలో దోమల నివారణకు చర్యలు



**ధర్మారం ఆగస్టు 7 (నినాదం) :** మండలంలోని పత్తిపాక గ్రామంలో ఈరోజు సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో దోమల నివారణ కై మిషన్ తో గ్రామం అంతా మందును స్ప్రే చేయించారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో దోమల బెడద ఎక్కువగా ఉన్నదని, గ్రామస్తులు విష జ్వరాల బారిన పడతారని గ్రహించిన సర్పంచ్ వాటి నివారణకు చర్యలు చేపట్టడంతో గ్రామస్తులు పాలక వర్గాన్ని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ వార్డు సభ్యులు రేశవని మహేష్, కర్నె నరేష్, కాంత రాజు, కారోబర్ ఏదుళ్ల రవికుమార్ వేగోళం భాస్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది రమేష్ చంద్రయ్య లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలల్లో తల్లిపాల వారోత్సవాలు





**ధర్మారం ఆగస్టు 7 (నినాదం) :** మండలంలో అంగన్వాడీ కేంద్రాలల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఈరోజు పత్తిపాక బొమ్మరెడ్డిపల్లి ఎర్రగుంటపల్లి కొత్తపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ బ్లాండీ న ఎర్రగుంటపల్లి కొత్తపల్లి బొమ్మరెడ్డి పల్లి గ్రామాలలో పాల్గొని తల్లిపాల విశిష్టతను గర్భవతులకు, బాలింతలకు వివరించారు తల్లిపాలు పుట్టిన శిశువులకు ఎంతో శ్రేష్టమైనవి అని అలాగే అందులో రోగ నిరోధక శక్తి కూడా ఇమిడి ఉంటుందని తప్పనిసరిగా బాలింతలు అప్పుడే పుట్టిన శిశువులకు విధిగా తల్లిపాలను పట్టించాలని అన్నారు. పత్తిపాకలో అన్న ప్రసన్న మరియు అక్షరాభ్యాస కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ లు హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్లవి కిడ్జ్ స్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు






**చేవెళ్ళ ఆగస్టు 7( నినాదం):** పల్లవి కిడ్జ్ స్కూల్‌లో బోనాల పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయ పోతురాజుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, తమ అందమైన ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ఈ సంద ర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ గారు మాట్లాడుతూ... మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేయడం, వాటి గొప్పతనాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బోనాల పండుగ మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, చిన్నారులు ఇలాంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో...స్కూల్ ప్రిన్సిపాల్ బరిరా ఖాతూన్ గారు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు, పండుగ వాతావరణంతో పల్లవి కిడ్జ్ స్కూల్ ప్రాంగణం సందడిగా మారింది.

## పత్తిపాకలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్



**ధర్మారం ఆగస్టు 7 (నినాదం) :** స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఈరోజు గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యన భోజ నాన్ని, నాణ్యతను పరిశీలించారు సర్పంచి స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఇదే విధంగా విద్యార్థులకు అందించాలని, వంట సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలాగే పాఠశాలలో బోధన విధానం విద్యార్థుల విద్యా ప్రమాణాలు విద్యార్థులు కావలసిన మౌలిక వసతులు ఇతర అత్యవసరాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణి.. హరీష్, కార్యదర్శి కిరణ్ మహేష్ నరేష్ అంజయ్య ఎంఎల్ హెచ్పి శ్రీలత ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 10న చలో ఇందిరా పార్క్‌ను విజయవంతం చేయండి

**దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం మహా నిరసన**



**మంథని, ఆగస్టు 7 (నినాదం) :** దళిత క్రైస్తవులకు జరుగుతున్న చారిత్రాత్మక అన్యాయానికి వ్యతిరేకంగా ఈనెల 10న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరగనున్న చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, కరీంనగర్ డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ తాళ్లపల్లి జాషువా పిలుపునిచ్చారు. శుక్రవారం మంథని పట్టణంలోని పాత పెట్రోల్ బంకు సమీపంలో చలో ఇందిరా పార్క్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ తాళ్లపల్లి జాషువా మాట్లాడుతూ దళిత క్రైస్తవుల రాజ్యాంగ హక్కులను హరించిన రాష్ట్రపతి ఉత్తర్వులు అమలులోకి వచ్చిన ఆగస్టు 10వ తేదీన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవ మహా నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గద్దపాటి విజయరాజు పాల్గొంటారని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు దశాబ్దాలుగా జరుగుతున్న వివక్షను తొలగించి, ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ హోదా సాధనే లక్ష్యంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల నుండి దళిత క్రైస్తవులు పెద్ద ఎత్తున తరలివచ్చి, తమ ఐక్యతను, ఉద్యమ స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ మహా నిరసన సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు అంకరి కుమార్, పాస్టర్ గంగరాజు, పాస్టర్ ఎం రాజకుమార్, పాస్టర్ మచ్చ దేవిడ్ లతోపాటు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ పాదయాత్ర

**మోడీని గద్దె దించే వరకు పోరాటం కొనసాగుతుంది**

**మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



**భీమదేవరపల్లి, ఆగస్టు 7 (నినాదం):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సీపీఐ చేపట్టిన ప్రచార జాత పాదయాత్రలో భాగంగా శుక్రవారం ముల్కనూర్‌లో రెండో రోజు పాదయాత్ర ఉత్సాహంగా సాగింది. సహకార బ్యాంకు నుంచి కొత్తపల్లి వం–కు నిర్వహించిన ఈ యాత్రలో సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, “బీజేపీ పాలనలో ప్రజలపై ధరల భారం పెరిగింది. రైతులు, కార్మికులు, యువత, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించే వరకు సీపీఐ పోరాటం కొనసాగుతుంది” అని అన్నారు. రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని, కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఆగస్టు 6 నుంచి ప్రారంభమైన సీపీఐ ప్రచార జాత పాదయాత్ర దేశవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల గుండా సాగి, సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే మహార్యాలీతో ముగుస్తుందని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున ఈ పోరాటానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్రసమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ఎన్టీపీసీ మరో ముందడుగు..!

**సీఎస్ఆర్ ఆధ్వర్యంలో మూడు నెలల బ్యూటీషియన్ శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం**

**స్వయం ఉపాధి - ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా మహిళలకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ**





**రామగుండం, ఆగస్టు 07 (పినినాదం):** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ఎన్టీపీసీ రామగుండం తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా మూడు నెలల బ్యూటీషియన్ శిక్షణా కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని దీప్తి మహిళా సమితి (డీఎంఎస్) అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంఎస్ సీనియర్ సభ్యులు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధి అవకాశాలే లక్ష్యం గ్రామీణ ప్రాంత మహిళలకు బ్యూటీషియన్ రంగంలో అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను అందించి, వారు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ఈ శిక్షణ దోహదపడనుంది. శిక్షణ అనంతరం మహిళలు సొంతంగా బ్యూటీ పార్లర్లు ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఉపాధి అవకాశాలను సృష్టించుకునే వీలుంటుంది. మహిళా సాధికారతకు ఎన్టీపీసీ అండ సమాజంలోని మహిళలను ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపించడంలో భాగంగా ఎన్టీపీసీ రామగుండం ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోంది. పరిసర గ్రామాల మహిళల జీవనోపాధి మెరుగుపడేలా చర్యలు చేపడుతూ సామాజిక అభివృద్ధికి తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తోంది.

**సుస్థిర అభివృద్ధి దిశగా మరో అడుగు**

సమగ్ర సామాజికాభివృద్ధి, మహిళా సాధికారత, ఉపాధి కల్పన వంటి లక్ష్యాలతో ఎన్టీపీసీ చేపడుతున్న ఈ కార్యక్రమం స్థానిక మహిళలకు కొత్త ఆశలను నింపుతూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## మా సమస్యను మేమే పరిష్కరించుకున్నాం



**వికారాబాద్, ఆగస్టు 7(నినాదం ):** వికారాబాద్ జిల్లాలో కేంద్రంలో 17 వ వార్డు, భవాని నగర్ అంతర్గత రోడ్లు ఇబ్బందికరంగా ఉన్నాయని 15 రోజులు వేచి చూశారు ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూశామని కాలనీ వారు అన్నారు. ఎవ్వరు రారు ఏమి చేయరని గమనించి రోడ్డు సమస్యను స్వచ్ఛందంగా పరిస్కారం చేసుకున్నారు. సమస్య పరిస్కారం కావాలంటే కాలనీ వాసులందరూ తమ సమిష్టి కృషితో సహాయం చేసుకుంటూ రోడ్డును శుభ్రం చేసుకుంటున్నారు. ఈ సందర్భం గా పలువురు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు భాగులేకపోవడం తో ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహించే నాయకుడు, నాయకురాలు ఇబ్బంది పడరని ఈ నేపథ్యంలో నే మంచి నిర్ణయం తీసుకున్నారని ప్రశంశించారు. ఎందుకంటే నిత్యం కింద పడేది మనమే మన పిల్లలే కాబట్టి అందరూ కలిసి డబ్బులు వేసి చేస్తున్నందుకు ఒకరిని ఒకరు అభినందించుకున్నారు. పనులు చేయిస్తున్న చేస్తున్న వారికి కాలనీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు అక్రమాలపై అధికారులు కొరడా




**రాజంనగర్ ఆగస్టు 7 (నినాదం ):** నర్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని మరి చెట్టు జంక్షన్ నుండి పంచవటి కమాన్ వరకు రోడ్డును పూర్తిగా ఆక్రమణలకు గురై వాహనదారులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానికులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనికి శుక్రవారం నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు మధ్య రోడ్డును అక్రమణాలపై జెసిబి సహాయంతో 33 అక్ర మ కట్టడాలను గుడి సెలను అధికారులు పూర్తిగా తొలగించారు. రోడ్లను ఆక్రమించి కట్టడాల నిర్మిస్తే సహించేది లేదని డిసి హెచ్చరించారు. వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పతే ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మీ సురక్ష సహచరి అవగాహన కార్యక్రమం



**అల్వాల్, ఆగస్టు 7 నినాదం):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫంక్షన్ హాల్ లో మహిళ సంఘాల సభ్యులకు మీ సురక్ష సహచరి కార్యక్రమం నిర్వహించారు. అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, మహిళలకు చట్టపరమైన హక్కులు, అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేస్ట్ జూన్ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డి సిపి ఉషారాణి, బేగంపేట్ ఏసిపి గోపాల కృష్ణమూర్తి, బేగంపేట్ ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుజిత, అల్వాల్ పీ హెచ్ సి డాక్టర్ శ్రీకాంత్, ఎస్సైలు రాఘవేందర్ రెడ్డి, గీత కిరణ్, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
08 ఆగస్టు 2026

## ఆషాడ పండుగలు... అమ్మవార్ల అనుగ్రహ వేదికలు

### ఘనంగా జై శ్రీరామ్ నగర్‌లో అమ్మవార్ల కళ్యాణ మహోత్సవ వేడుకలు

### మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి



**జవహర్ నగర్, ఆగస్టు 7 (నినాదం):** ఆషాడ పండుగలు అమ్మవార్ల అనుగ్రహానికి వేదికలని మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి చామకూర మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని జై శ్రీరామ్ నగర్ కాలనీలో ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా శ్రీ కనకదుర్గ, శ్రీ రేణుక ఎల్లమ్మ ,శ్రీ నల్ల పోచమ్మ తల్లుల కళ్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం కనుల పండుగలా జరిగాయి. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ఆషాడ మాస పండుగలు అమ్మవార్ల అనుగ్రహానికి వేదికలని కనకదుర్గమ్మ తల్లి నల్ల పోచమ్మ తల్లుల దీవెనలు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ ఏడు వర్షాలు సమృద్ధిగా కురిసి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తద్వారా తెలంగాణ ఆకుపచ్చని తెలంగాణగా వర్ధిల్లాలని కోరుతున్నారు. అనంతరం అమ్మవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, కాలనీవాసులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షుడిగా మార్కపురి శివప్రసాద్



**జయశంకర్‌భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 7 (నినాదం):** సమాచార హక్కు చట్టం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా మార్కపురి శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన నేషనల్ చైర్మన్ డా. చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సుర స్రవంతి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు తోట సురేష్, జిల్లా కన్వీనర్ కాసాని దేవేందర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిస్వార్థంగా నిర్వహిస్తూ, సమాచార హక్కు చట్టం లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే భూపాలపల్లి మండలంలో కమిటీలను బలోపేతం చేసి, సంస్థను గ్రామ స్థాయి వరకు విస్తరించేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని మార్కపురి శివప్రసాద్ స్పష్టం చేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం

### మండల కమిటీ అధ్యక్షురాలిగా ఎర్రమళ్ళ శాంతకుమారి






**హుజుర్నగర్ (మఠంపల్లి) ఆగస్టు 7 (నినాదం):** ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల సమావేశం ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ రన్మియా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఇట్టి సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా ఎర్రమళ్ళ శాంత కుమారి ఉపాధ్యక్షులుగా భూక్య ముత్యాలు ప్రధాన కార్యదర్శిగా కాటపల్లి పుష్ప, సహాయ కార్యదర్శిగా పాశం భద్రమ్మ, కోశాధికారిగా సత్తారపు వెంకటేశ్వర్లు మండల కార్యవర్గ సభ్యులుగా మలికంటి పద్మ, తుపాకుల మంగమ్మ, బానోతు నీల ఉయ్యాల పుల్లమ్మ గురు స్వామి, పిల్లి లలిత ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## పెన్నా సిమెంట్స్‌కు హైకోర్టు షాక్

### ప్రజా రహదారిపై యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశం


Notice before Admission.
This writ petition is filed seeking the following relief:

**పాలకీడు,ఆగస్టు 7(నినాదం):** పాలకీడు మండలం శూన్యపహాడ్--దామరచర్ల మండలం గణేష్‌పహాడ్ మధ్య ఉన్న సుమారు 3 కి.మీ. ప్రజా బీటీ రహదారిని మైనింగ్‌లో కలపకుండా యథాతథ స్థితి కొనసాగించాలని తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ఈ రహదారిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గ్రామస్తులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై పిటిషనర్ల తరఫున హైకోర్టు న్యాయవాది నక్క నవీన్ వాదించగా, ప్రభుత్వం, కంపెనీ తరఫు న్యాయవాదులు కూడా తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు, నల్లగొండ జిల్లా కలెక్టర్ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజల అభిప్రాయాలు సేకరించి వారం రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అలాగే విచారణ పూర్తయ్యే వరకు వివాదాస్పద ప్రజా రహదారిపై ఎలాంటి పనులు చేపట్టరాదని పెన్నా సిమెంట్స్ (అదానీ గ్రూప్)కు స్పష్టం చేసింది. ప్రజల ప్రయాణ హక్కులు, ప్రజా రహదారి పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ హైకోర్టు ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### తల్లిపాలే శిశువుకు సంపూర్ణ రక్షణ

### సర్పంచ్ వేముల అరుణ రాజేశం



**దుబ్బాక, ఆగస్టు 7(నినాదం):** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేముల అరుణ రాజేశం మాట్లాడుతూ, పుట్టిన ప్రతి శిశువుకు తల్లిపాలే సంపూర్ణ పోషకాహారం అందించి వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని అన్నారు. పుట్టిన గంటలోపు ముర్రిపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా శిశువుకు పట్టించాలని, తల్లిపాలు శిశువు ఎదుగుదలతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అలాగే గర్భిణీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ భాగ్యమ్మ, హెల్త్ సూపర్వైజర్ శోభారాణి, అంగన్వాడి టీచర్లు వై. పద్మ, లావణ్య, ఆయా కవిత, ఏఎన్ఎం పుష్పలత, ఆశా వర్కర్ శోభ, వార్డు సభ్యులు కండ్లకొయ్య స్వరూప, వేముల బాబాయ్, గ్రామ ప్రజలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బడీడు పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### బాలల హక్కుల సభ్యురాలు గోగుల సరిత





**జవహర్ నగర్, ఆగస్టు 7 (నినాదం):** బడి ఈడు పిల్లలను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని బాలల హక్కుల సభ్యురాలు గోగుల సరిత పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ గబ్బిలాల పేటలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీలోని స్థానిక సమస్యలతో పాటు పిల్లల విద్యా హక్కులు సంక్షేమానికి సంబంధించిన పలు విషయాలపై సమీక్ష జరిపారు. పిల్లల ఆధార్ బర్త్ సర్టిఫికెట్ల మంజూరుకు హామీ ఇచ్చి అనంతరం మాట్లాడుతూ గబ్బిలాల పేటలో బడి ఈడు పిల్లలందరూ బళ్లోకి వచ్చే విధంగా పిల్లల తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గురించి ఆరా తీశారు. పాఠశాలలో ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ లేని పిల్లల డేటాను తక్షణమే సేకరించి అందించాలని ఆదేశించారు. ఎటువంటి ఆధారాలు లేకపోయినా పిల్లలకు ఆధార్ జనన ధ్రువీకరణ పత్రాలు అందేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పాఠశాల ప్రాంగణంలోని ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థపై బస్తీ వాసులతో మాట్లాడుతూ గబ్బిలాల పేటలోని బుడగ జంగాల బస్తీ వాసులతో సమావేశమై వారి సమస్యల గురించి సావధానంగా విని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను సందర్శించి మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు. అవసరమైతే పిల్లలను తీసుకెళ్లడానికి ఆయమ్మను పంపించేలా సిడిపిఓ లతో మాట్లాడతానని తెలిపారు. సొంత భవనం కేటాయింపు కోసం కృషి చేస్తానని ప్రస్తుత అద్దభవనంలో తాత్కాలికంగా నడుస్తున్న పాఠశాల సమస్యలను స్థానికులు సరిత దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంత త్వరగా భూమిని కేటాయించి నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి తగిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల సాధన కమిటీ కన్వీనర్ సూర వెంకటయ్య, కమిటీ సభ్యులు ఆవుల దుర్గేష్, అల్లూరి సావిత్రి, కురుమయ్య, నరసింహ, రాణి, స్వప్న, పద్మ, యూత్ మెంబర్లు కృష్ణ ప్రసాద్ సాయి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే... ఆరోగ్యానికి మూలం





- వైఎస్సార్ నగర్‌లో వైభవంగా 'ఫ్రైడే–డ్రైడే'..
- దోమల నివారణపై ఇంటింటి అవగాహన!
- కీసర సర్కిల్ డిసి జి. రామలింగం

**జవహర్ నగర్, ఆగస్టు 7 ( నినాదం):** పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలమని దోమల నివారణకై ప్రతి ఒక్కరు ఇంటింటికి అవగాహన కల్పించాలని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. రామలింగం పిలుపునిచ్చారు. మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు, కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో ఎంటమాలజీ విభాగం శుక్రవారం రోజున "ఫ్రైడే – డ్రైడే" దోమల నివారణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కీసర సర్కిల్ పరిధిలోని జవహర్‌నగర్ డివిజన్, వైఎస్సార్ నగర్ కాలనీలో ఈ ప్రత్యేక ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంటమాలజీ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ దోమల వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. నిల్వ ఉన్న నీటిలోనే దోమలు వృద్ధి చెందుతాయని హెచ్చరిస్తూ, నీరు నిల్వ ఉన్న పాత పాత్రలు, టైర్లు, పూల కుండీల్లోని నిల్వ నీటిని తొలగించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన అనంతరం స్థానిక గవర్నమెంట్ హై స్కూల్‌లో విద్యార్థులకు "దోమ పుట్టకుండా.. దోమ కుట్టకుండా" తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే"గా పాటించి ఇళ్లలోని నీటి పాత్రలను శుభ్రం చేసుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలమని, ప్రతి ఒక్కరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించి దోమల నివారణకు కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ భాస్కర్, తిరుపతి రాజ్, వార్డ్ ఎంటమాలజీ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, స్వామిలతో పాటు కాలనీ ప్రతినిధులు, ఎంటమాలజీ విభాగం సిబ్బంది, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేము ఎవ్వరం బాగోద్వేగానికి గురికాలేదు

### కాళేశ్వర దేవస్థాన పూజారులు



**మహాదేవపూర్ ఆగస్టు 7, (నినాదం):** కాళేశ్వర దేవస్థానం పునర్నిర్మాణం లో భాగంగా ఆలయాన్ని కూల్చివేస్తుంటే తాము ఎవ్వరం బాగోద్వేగానికి గురి కాలేదని కాళేశ్వరం దేవస్థానం పూజారులు వెల్లడించారు. శుక్రవారం ఆలయం వద్ద విలేకరుల సమావేశంలో పూజారులు ఏకగ్రీవంగా మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేల సంవత్సరాల చారిత్రక, ఆధ్యాత్మిక వైభవం కలిగిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం మరింత వైభవంగా కృష్ణశిల తో శాశ్వత రాతి కట్టడం గా పునర్నిర్మాణం కావడం మా అదృష్టంగా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని వారు తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావడం ప్రతి అర్చకునికి గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. ఆలయ పునర్నిర్మాణం తొందరపాటు నిర్ణయం కాదని ఆగమ శాస్త్ర నిపుణులు, వేద పండితులు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, శృంగేరి శారదాపీఠం జగద్గురువుల మార్గదర్శకత్వంతో అన్ని శాస్త్రోక్త నియమాలను పాటిస్తూ ఈ కార్యక్రమం చేపట్టుతున్నారని, శృంగేరి జగద్గురు శ్రీ శ్రీ విధుల శేఖర భారతి మహా స్వామి వారి అనుమతి ఆశీస్సులు తీసుకున్నా అనంతరమే ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 198 కోట్లతో కాళేశ్వర క్షేత్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తుందని ప్రస్తుతం తొలగిస్తున్న గర్భాలయం 1982 లో నిర్మించబడిందని కాలక్రమేన అది శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు నిర్మాణంలో పలుభాగాలు దెబ్బతిన్నాయని భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సాంకేతిక నిపుణులు ఇంజనీర్లు ఆగమశాస్త్ర పండితులు సూచనల మేరకు ప్రభుత్వం పునర్నిర్మాణానికి ఆమోదం తెలిపిందని వారు వివరించారు. కాళేశ్వర క్షేత్రాన్ని మరింత వైభవంగా అందించాలని సంకల్పంతో ఈ మహత్తర కార్యక్రమం కొనసాగుతుందని సోషల్ మీడియా వదంతులను ఎవరు నమ్మకూడదని వారు పేర్కొన్నారు. సమావేశంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ, ముఖ్య అర్చకులు ఆరుట్ల రామాచార్యులు, అర్చకులు గట్టు రాము, శరత్ చంద్ర శర్మ, రామకృష్ణ, పవన్ శర్మ, విజయ్ శర్మ, రాజు శర్మ, ఫణి శర్మ, రాధాకృష్ణ శర్మ లు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలను జయప్రదం చేయండి



**హుజూర్నగర్,ఆగస్టు 07 (నినాదం ):** విప్లవ వీరుడు సర్దార్ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 376 వ జయంతి వారోత్సవాలు ఆగస్టు 10న హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరుగు వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కేశ గాని నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ కంతమహేశ్వర సురమాంబ తల్లి దేవాలయంలో పోస్టర్ ను హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం నుంచి గౌడ సోదరులు సోదరీమణులు పెద్ద ఎత్తున అందరూ శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలకి అందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమలో ముఖ్య అతిథిగా నూతనంగా హుజూర్నగర్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది కుక్కడపు బాలకృష్ణ గౌడ్ ని గౌడ పెద్దలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాస రావు న్యాయవాది బాలకృష్ణ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు రిటైర్ ఎస్సై దొంతగాని నాగేశ్వరరావు గౌడ్ జై గౌడ జాతీయ ఉద్యమం జాతీయ ఉపాధ్యక్షులు నారగోని శంకర్ గౌడ్ సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు రామకృష్ణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ గాని నరసింహ గౌడ్ గీత కార్మిక సంఘం అధ్యక్షులు పండ్ల హుస్సేన్ గౌడ్ బెల్లంకొండ అమర్ గౌడ్ వీరమల్ల రామకృష్ణ గౌడ్ పులి గోవింద గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, సోమ గాని మహేష్ గౌడ్, పుట్ట నరసింహ గౌడ్, గందు అర్జున్ గౌడ్, నర్సింగ్ సతీష్ గౌడ్, కుక్కడపు నరేష్ గౌడ్, గందు సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలి

### చైర్మన్ పత్య నాయక్




**ఆమనగల్లు,ఆగస్టు 07(నినాదం):** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ అన్నారు. శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోని పల్లి గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో చైర్మన్ పత్య నాయక్ పాల్గొని మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించాలని, తద్వారా కరువును నివారించవచ్చని ఆయన పిలుపునిచ్చారు. మానవ సమాజంలో మొక్కలు అత్యంత కీలకమైనవని.. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కను పెంచితే పెరిగి పెద్దవై మనకు ఆక్సిజన్ ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆంజనేయులు, టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ ఏఈ, కౌన్సిలర్లు ఎనమల రమేష్, మొక్తాల వెంకటయ్య, నాగిళ్ళ జగన్, అనుష శ్రీశైలం, రమేష్, రామకృష్ణ, షర్ఫు, మహబూబ్, మున్సిపాలిటీ సిబ్బంది మరియు యువజన సంఘాల నాయకులు సురేష్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మండలంలో వెల్లువెత్తిన ఉపాధ్యాయుల నిరసన

### ఉపాధ్యాయులను సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం



**డోర్నకల్ /మరిపెడ (నినాదం ):** మరిపెడ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జిలతో తమ నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అనేక సమస్యలతో సతమతం అవుతున్న సమయంలో నేనున్నానంటూ ఉపాధ్యాయ,ఉద్యోగులకు తగిన న్యాయం చేస్తానంటూ అధికార పీఠం అధిరోహించి, ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్నట్లుగా ఉన్నాయని,కొత్తగా రావలసిన డి.ఏలు, ప్రకటించిన వాటి బకాయిలు కూడా ఇవ్వకపోవడం శోచనీయమని, మూడు సంవత్సరాల క్రితమే రావలసిన పి ఆర్ సి ఇంతవరకు ఇవ్వకపోగా ఆరు డి.ఏ లను పెండింగులో ఉంచటం ద్వారా ప్రభుత్వం నిరంకుశత్వం ను ప్రదర్శిస్తుందని, ఒకవైపు ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వమని,ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూనే ఇలా ఉపాధ్యాయులు ఉద్యోగులు కు రావలసిన పి. ఆర్సీ ని, డి.ఏ లను ప్రకటించకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయులను మనోవేదనకు గురి చేస్తుందని,ప్రభుత్వము అధికారంలోకి రాకముందు సిపిఎస్ ను రద్దు చేస్తామని ఇచ్చిన మాట ను విస్మరించిందని ఉపాధ్యాయ ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తూ మొదటి దశ ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో తమ నిరసనను వ్యక్తం చేశారు. జిపిఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని డిఏలను ప్రకటించాలని. సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలని ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని 317 జీవోలో నిలిచిపోయిన ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని నినదించారు. నిరసన కార్యక్రమాలలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శినందిగామ జనార్ధనాచారి, మరిపెడ మండల టిఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ రావు,అధ్యక్షులు జి లింగా నాయక్, టి. పి. టి. ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాఫీజర్, పవన్ లు ఉపాధ్యాయులు నెహ్రూ, దేవ్లా, ప్రసాదరావు, గోవర్ధన్,మంగు నాయక్,లాల్ చంద్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరోను విజయవంతం చేయండి

### పల్లె వెంకట్ రెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు



**హుజుర్నగర్, ఆగస్టు 07 (నినాదం ):** కార్మిక,కర్షక,వ్యవసాయకూలీలు ఐక్యమై ఈ నెల 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాలని తెలంగాణ రాష్ట్ర సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హుజూర్నగర్ లోని శాంతి స్థూపం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను అధ్యక్షతన జరిగిన జీపు జాత ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆగస్టు 10 కి చాలా ప్రధాన్యత ఉందని, ఆనాడు క్విట్ ఇండియా ఉద్యమాన్ని మొదలు పెట్టి మనదేశం నుండి బ్రిటిష్‌వారిని పారదోలేందుకు నాంది పలికిన రోజన్నారు. అందుకే ఆరోజు రైతులు, కార్మికులు,వ్యవసాయ కూలీలు ఏకమై ఈ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో ఆయా వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా చేసిన చట్టాలను రద్దు చేయాలని నినదించాలన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది జైల్ బరో కార్యక్రమంలో పాల్గొన్న బోతున్నారన్నారు. రైతుల నల చట్టాల వ్యతిరేకంగా జరిగిన పోరాటం మర్చిపోలేనిదన్నారు. రైతాంగానికి స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని,కార్మికుల లేబర్ కోడ్ లు రద్దు చేసిన దానికి వ్యతిరేకంగా,గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిన దాని వ్యతిరేకంగా ఈపోరాటం జరుగుతుందన్నారు. ఇటీవల ఢిల్లీలో పేపర్ లీకేజీ విషయంలో లక్షలాది మంది విద్యార్థులు ఐక్యమై కేంద్ర విద్యా శాఖ మంత్రిని దించిన చరిత్ర ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం మెడలు వంచాలంటే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై పోరాటాలు సాగించాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌలు రైతుల సంఘం రాష్ట్రకమిటీ సభ్యుడు దుర్గి బ్రహ్మం,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పోసనబోయిన హుస్సేన్,బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్,రైతు సంఘం పట్టణ కార్యదర్శి రేపాకులమురళి,నాయకులు చిన్నం వీరమల్లు,సిఐటియు నాయకులు ఇంటి తిరపయ్య,కొమర రాజు,చింతకాయల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాలు, తీజ్ వేడుకలు



**పాలకవీడు,ఆగస్ట్7(నినాదం):** పాలకవీడు మండల కేంద్రంలోని మౌనిక న్యూ మాంటిస్సోరి స్కూల్‌లో శుక్రవారం బోనాలు, గిరిజన సంప్రదాయ పండుగ తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆదిమల్ల గోపి మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించగా, గిరిజన వేషధారణలో విద్యార్థులు ప్రదర్శించిన తీజ్ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శనివారం । తెలంగాణ
8 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కేరళ ఈ/ఎం హైస్కూల్లో ఘనంగా రెయిన్ డే వేడుకలు



**హుస్నాబాద్ ఆగస్టు 7 (నినాదం):** హుస్నాబాద్ పట్టణంలోని కేరళ ఈ/ఎం హైస్కూల్లో శుక్రవారం నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులతో రెయిన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రెయిన్‌కోట్లు, గొడుగులు (అంబ్రెలాలు) ధరించి వర్షంలో ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్, ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ చిన్నారులకు ప్రకృతిపై అవగాహన కల్పించడంతో పాటు వర్షాల ప్రాధాన్యతను తెలియజేయడం కోసం రెయిన్ డే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురిస్తే వ్యవసాయం అభివృద్ధి చెందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య కూడా తీరుతుందని విద్యార్థులకు వివరించారు. వర్షాలను ప్రేమిస్తూ ప్రకృతిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అల్లే శైలేందర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా బోనాల వేడుకలు పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్...

బోనం ఎత్తుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.



**కామారెడ్డి రూరల్,ఆగస్టు 07 ( నినాదం ) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ వాటర్ వర్క్స్,శానిటేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో కామారెడ్డి పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలను నిర్వహించిన మున్సిపల్ వాటర్ వర్క్స్, శానిటేషన్ సిబ్బందిని చైర్పర్సన్ అభినందించారు. పట్టణ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ, తాగునీటి సరఫరా,పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ సిబ్బంది సేవలను ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ కాసార్ల గోదావరి స్వామి,కౌన్సిలర్ కాళ్ళ గణేష్,మున్సిపల్ అధికారులు,వాటర్ వర్క్స్,శానిటేషన్ సిబ్బంది మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి రూరల్,ఆగస్టు 07 ( నినాదం ) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో శుక్రవారం నిర్వహించిన 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా వార్డులోని పలు వీధుల్లో పర్యటించి,పరిసరాల పరిశుభ్రతపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నివాసాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ,మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా 'ఫ్రైడే--డ్రైడే'పాటిస్తూ. ట్యాంకులు,కూలర్లు,పాత టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి ఎండబెట్టాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే వ్యాధుల నివారణ,పరిసరాల పరిశుభ్రత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గ్యార అఖిల,సత్యం,కమిషనర్ పర్వతాలు,ఏఈ వేణు ప్రసాద్,ఆర్ఓ గోపాల్ రెడ్డి,సానిటరీ ఇన్స్పెటర్ ప్రశాంత్,మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# శాలువాలకు స్వస్తి.. చేనేత నేతన్నలు నేసిన టవళ్లే వాడాలి

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు..







**హుస్నాబాద్ ఆగస్టు 7(నినాదం):** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలని, అతిథులకు శాలువాలు కప్పే సంప్రదాయానికి బదులుగా నేతన్నలు నేసిన చేనేత టవళ్లను అందించే విధానాన్ని అలవాటు చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన చేనేత కార్మికుడు అల్వాల రాములు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షల ఆర్థిక సహాయ చెక్కును అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేత రంగం ప్రతీక అని పేర్కొంటూ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇకపై శాలువాల వినియోగాన్ని తగ్గించి, నేతన్నలు నేసిన చేనేత టవళ్లను అతిథి సత్కారాల్లో ఉపయోగించాలని పిలుపునిచ్చారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ శాఖల అధికారులకు చేనేత ఉత్పత్తుల వినియోగంపై ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. గతంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత రంగానికి సంబంధించిన పెండింగ్ అంశాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పరిష్కరిస్తున్నామని తెలిపారు. హ్యాండ్లూమ్‌తో పాటు పవర్‌లూమ్ క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తుందని, హుస్నాబాద్‌లో విద్య, వైద్యం, పర్యాటకం, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. చేనేత కార్మికుడు మరణిస్తే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, మహిళలకు ఆకుపచ్చ రంగు, ఎరుపు అంచుతో కూడిన చేనేత చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తోందని తెలిపారు. దేవాదాయ శాఖలోనూ పాలిథిన్ లేదా ఇతర శాలువాలకు బదులుగా నేతన్నలు తయారు చేసిన చేనేత ఉత్పత్తులనే వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరమణ, చేనేత సహకార సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, అధికారులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

98 యూనిట్ల రక్త సేకరణ.

రక్తదాతలను అభినందించిన కామారెడ్డి జిల్లా ద సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి.

ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త.

**కామారెడ్డి రూరల్,ఆగస్టు 07 ( నినాదం ) :** కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల కేంద్రంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం వాసవి క్లబ్ మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి రక్తదాతల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కామారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి పి. నాగరాణి మరియు ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త లు మాట్లాడుతూ చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరం నిర్వహించిన నిర్వాహకులను అభినందించి రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రక్తదాతలను ప్రోత్సహించడం కోసం వాటర్ బాటిల్ లు,ప్రశంస పత్రాలను అందజేసిన శ్రీ మణికంఠ భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు బాశెట్టి నాగేశ్వర్ ను అభినందించి సన్మానించడం జరిగింది. వాసవి క్లబ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కమిటీలను అభినందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి,వాసవి క్లబ్ అధ్యక్షుడు మురికి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి రెడ్ శెట్టి శ్రీనివాస్,జోన్ చైర్మన్ నాగ భూషణం,వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బ యాదగిరి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అమ్మద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరవ ణ,జాలిగామ శ్రీకాంత్,లీడర్ టీవీ సీఈవో బట్టుపల్లి నరేష్ గౌడ్,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న,నంగునూరి కాశీనాథం,మందుల రామచంద్రం,పప్పుల ఆంజనేయులు మొదలగువారు పాల్గొనడం జరిగింది.





# మహాలక్ష్మి అమ్మవారికి పట్టు వస్త్రాలు....

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

వనమహోత్సవంలో మొక్కల నాటకం






**మెట్ పల్లి, ఆగస్టు 7 :(నినాదం):** ఆషాఢ మాస బోనాల సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని కోరుట్ల నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సుభిక్షంతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన జువ్వాడి నర్సింగ్‌రావు, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి , మున్సిపల్ వైస్‌చైర్మన్ ఓంకారి నవీన్, డిఎస్పి రాములు, సీఐ సురేష్ బాబు, ఎస్సై పబ్బ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మొహమ్మద్ రైసోద్దిన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## పిటిషన్లపై తక్షణ స్పందన.. సిసిటిఎన్ఎస్‌లో నమోదు, రసీదు జారీ

పిటిషన్ స్వీకరణ నుంచి పరిష్కారం వరకు పారదర్శకత

-- రిసెప్షన్ వర్టికల్ సిబ్బందికి ఎస్పీ దిశానిర్దేశం.

కామారెడ్డి జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర.



**కామారెడ్డి రూరల్ ఆగస్టు 07 ( నినాదం ) :** కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర శుక్రవారం జిల్లా పో లీస్ కార్యాలయంలో నిర్వహించిన రిసెప్షన్ వర్టికల్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి పలు కీలక సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్లకు అందించే ప్రతి పిటిషన్‌ను ఎలాంటి ఆలస్యం లేకుండా సిసిటిఎన్ఎస్ లో నమోదు చేసి,పిటిషన్‌దారుడికి వెంటనే రిసీప్ట్ అందించాలని రిసెప్షన్ వర్టికల్ అధికారులను ఆదేశించారు. పిటిషన్ స్వీకరించిన వెంటనే వివరాలను సక్రమంగా నమోదు చేసి,తదుపరి చర్యలను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా,మర్యాదపూర్వకంగా,పారదర్శకంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ అన్నారు. పిటిషన్లను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత అధికారులు సత్వరమే పరిశీలించి,చట్టపరమైన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి ఫిర్యాదులను వెంటనే స్వీకరించి,వారికి సరైన మార్గదర్శకత్వం అందించాలని ఆదేశించారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు సత్వర సహాయం అందిస్తూ,అవసరమైన చర్యలు చేపట్టి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖ అందించే సేవల్లో వేగం,పారదర్శకత,బాధ్యత ప్రధానంగా ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. రిసెప్షన్ వర్టికల్ ప్రజలకు పోలీస్ శాఖతో తొలి పరిచయ వేదికగా ఉంటుందని,అందువల్ల ప్రతి సిబ్బంది ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, సదాశివ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్‌తో పాటు రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## చేనేతకు గౌరవం.. ఖాదీ కార్మికులకు ఘన సన్మానం....



**మెట్‌పల్లి, ఆగస్టు 7: ( నినాదం ):** జాతీయ చేనేత కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా, మెట్ పల్లి ఖాదీ ప్రతిష్ఠాన్‌లో సేవలందిస్తున్న చేనేత కార్మికులు మచ్చ అశోక్, రాజేందర్‌లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మెల శంకర్ శాలువాలు కప్పి సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సంప్రదాయ వస్త్ర సంస్కృతిని తరతరాలకు అందిస్తూ చేనేత కార్మికులు విశేష సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. నాణ్యమైన ఖాదీ వస్త్రాల తయారీలో కార్మికుల కృషిఅభినందనీయమని, వారి శ్రమ వల్లే చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తోందన్నారు. చేనేత రంగాన్ని బలోపేతం చేయాలంటే ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు ప్రజలు ఖాదీ, చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచాలని ఆయన సూచించారు. కార్మికుల సంక్షేమం, ఉపాధి భద్రతకు మరిన్ని చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మెల శివ, చిన్నయ్య, రమేష్, ఖాదీ ప్రతిష్ఠాన్ ఉద్యోగులు, చేనేత కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సీపీఐ అడుగులు...

– జిల్లా వ్యాప్తంగా పాదయాత్రలు..

'చలో ఢిల్లీ' ర్యాలీకి మద్దతు కూడగట్టే ప్రయత్నం...



**మెట్‌పల్లి, ఆగస్టు 7:( నినాదం):** ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సెప్టెంబర్ 1న నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' ర్యాలీకి మద్దతు కూడగట్టే లక్ష్యంతో సీపీఐ జిల్లావ్యాప్తంగా ప్రచార పాదయాత్రలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం మెట్‌పల్లిలో బస్‌డిపో నుంచి కొత్త బస్టాండ్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం మాట్లాడుతూ, ఆగస్టు 6 నుంచి 14 వరకు గ్రామాలు, పట్టణాల్లో ప్రజా సమస్యలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరల పెరుగుదల నియంత్రణ, ద్రవ్యోల్బణం అరికట్టడం, రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, కార్మిక హక్కుల పరిరక్షణ, మహిళా రిజర్వేషన్ల అమలు, ప్రభుత్వ విద్య–వైద్య రంగాల బలోపేతం, దళితులు, ఆదివాసీల సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న భారీ ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, సీపీఐ మెట్‌పల్లి పట్టణ కార్యదర్శి ఎండీ ఉస్మాన్, నాయకులు కొక్కుల శాంత, ఎన్నం రాధా, ఈనా ఫిర్దోస్, అందె వంశీకృష్ణ, పోశెట్టి, మల్లాపూర్ రాజన్న, తిప్పర్తి రమేష్‌తో పాటు సీపీఐ కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## డీఏపీ ఎరువులు సరఫరా చేయాలని కేంద్ర మంత్రికి వినతి



**ఆమనగల్లు, ఆగస్టు 7(నినాదం):** తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన మేరకు తగినంత డీఏపీ ఎరువులను సరఫరా చేయాలని కోరుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మరియు ఎంపీ సురేష్ శతాబ్ది కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు లోక్‌సభ ఎంపీలు సంతకాలు చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల కొరత తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

శనివారం, తెలంగాణ
8 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

## నల్లబ్యాడ్జీల నిరసన....

– యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని విద్యుత్ ఉద్యోగులు డిమాండ్....




**మెట్‌పల్లి, ఆగస్టు 7 (నినాదం):** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని కోరుతూ మెట్‌పల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట శుక్రవారం విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ విద్యుత్ రంగం ప్రజలకు అత్యవసర సేవలు అందించే కీలక ప్రభుత్వ రంగ సంస్థ అని పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో ప్రభుత్వ రంగ సంస్థలను మరింత బలోపేతం చేయాల్సింది పోయి ప్రైవేటీకరణ దిశగా చర్యలు తీసుకోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ఉద్యోగుల భద్రతతో పాటు ప్రజలకు అందే విద్యుత్ సేవల నాణ్యతపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని అభిప్రాయపడ్డారు. విద్యుత్ సంస్థలను లాభాపేక్షతో కాకుండా ప్రజా సేవా దృక్పథంతో నిర్వహించాలని, ఉద్యోగులు, కార్మిక సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రైవేటీకరణకు సంబంధించిన నిర్ణయాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని వారు కోరారు. నిరసన కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మన్ అజీజ్, మెట్‌పల్లి డివిజన్ జేఏసీ చైర్మన్ మునుగురి లక్ష్మణ్, కార్యదర్శి హరిప్రసాద్, జేఏసీ నాయకులు లక్కంపల్లి సురేష్, ఎండీ కరీం, శంకరయ్య, రవీందర్, భోయినపల్లి అశోక్, మహేష్, కమలాకర్, శరణ్య, లక్ష్మీ, రాజమ్మ, మౌనికతో పాటు విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ



**అమరచింత, ఆగస్టు 7, (నినాదం):** ఆత్మకూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల క్యాంపు వద్ద రూ, 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి మునిసిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, డిసిసి కార్యదర్శి తులసిరాజ్ యాదవ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగేశ్వర్,పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అమరచింత ఆత్మకు మండలాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణమైతే మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు మాత్రం అభివృద్ధి చేయడం లేదని చెప్పడం ఆశాస్పదంగా ఉందన్నారు. సంవత్సరంలోపల్లి ఆస్పత్రి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని వారు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పరమేష్ కౌన్సిలర్లు అండ్ శ్రీనివాసులు కోట్ల తిరుపతి సద్దల తులసి వెంకటరామ్నుడ కో ఆప్షన్ సభ్యులు సౌజన్య గంగాధర్, నాయకులు మహేష్, గోపాల్, గాలి పంపు శ్రీనివాసులు, మనివర్ధన్ రెడ్డి, దామోదర్, గడ్డం శ్రీకాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## బీరంగూడలో యువకుడిపై కత్తులతో దాడి..



**అమీన్‌పూర్, ఆగస్ట్ 7,(నినాదం ):** అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ శ్రీరామ్‌నగర్ కాలనీలో యువకుడిపై కత్తులతో దాడి ఘటన కలకలం రేపింది. మిత్రుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన బండారి అరవింద్‌పై సుమారు పది మంది వ్యక్తులు కత్తులతో దాడి చేసినట్లు బాధితుడు ఆరోపించాడు. ఈ ఘటనపై అమీన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు కొంతమందిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. మిగిలిన నిందితులను కూడా వెంటనే అరెస్ట్ చేయాలని అఖిల భారత వడ్డెర సంఘం నాయకులు పోలీసులను కోరారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఘటనకు సంబంధించిన సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి నిందితులను గుర్తించామని అమీన్‌పూర్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు. అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు తిరుమల దేవి, ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు వేముల దశరథ్, ప్రధాన కార్యదర్శి వరికుప్పల శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వేముల మధుసూదన్, నాంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు వల్లపు మల్లికార్జున్ తదితరులు పోలీసులను కలిసి ఫిర్యాదు చేశారు.

## రోస్టర్ విధానం సవరించాలి..

మాలలకు న్యాయం చేయాలి: ఆరె కిశోర్



**హుస్నాబాద్ ఆగస్టు 7 (నినాదం);** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అంగన్‌వాడీ నియామక నోటిఫికేషన్‌లో హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పోస్టుల రిజర్వేషన్ కేటాయింపులో ఎస్సీ జీ–3లోని మాల, అనుబంధ ఉపకులాలకు ఒక్క పోస్టు కూడా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరె కిశోర్ ఆరోపించారు. ఇతర వర్గాలకు, ముఖ్యంగా ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి పోస్టులు కేటాయించినప్పటికీ, రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లకు అర్హులైన ఎస్సీ జీ–3లోని మాల, అనుబంధ ఉపకులాలను పూర్తిగా విస్మరించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఎస్సీ జీ–3లోని మాల, అనుబంధ ఉపకులాలకు ఒక్క పోస్టు కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించిన ఆయన, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు, రిజర్వేషన్లు ఈ వర్గాలకు వర్తించవా అని నిలదీశారు. ఎస్సీ వర్గంలోని ఒక ఉపవర్గానికి పూర్తిగా అవకాశం లేకుండా చేయడం సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని, దీంతో మాల, అనుబంధ ఉపకులాల యువత విద్య, ఉద్యోగ అవకాశాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను కాలరాసే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేసిన ఆయన, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ప్రతి వర్గానికి సమానంగా అందేలా ప్రభుత్వం రోస్టర్ విధానాన్ని తక్షణమే పునఃసమీక్షించి, ఎస్సీ జీ–3లోని మాల, అనుబంధ ఉపకులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో 10న జైల్ భరో

కార్మిక రైతు వ్యవసాయకార్మిక సంఘాల పిలుపు



**అమరచింత, ఆగస్టు 7, (నినాదం):** ఆత్మకూరు శుక్రవారంనాడుజరిగిన సదస్సుకు సి ఐ టియు జిల్లా ఉపాధ్య క్షులు యస్. రాజు అధ్యక్షత న జరిగింది .సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల రాజు. తెలంగాణ రైతు సంఘశీ జిల్లా ప్రధాన కార్యదర్శి. డి. బాల్ రెడ్డి తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘము . జిల్లా అధ్యక్షులు యస్. అజయ్.. సి ఐ టి.యు.జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్. రమేష్.తెలంగాణ రైతు సంఘ శీ. జిల్లా ఉపాధ్యక్షులు జి యస్. గోపి లు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరుగు జైల్ భరో కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలను వేలాదిగా సమీకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం సామ్రాజవాదులకు లొంగిపోయి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను ప్రధానంగా మక్కజొన్నలు, పత్తి,పాలు,చేపలు జీరో టాక్స్ తోని దేశంలోకి దిగుమతి చేసుకోవడానికి అంగీకరించడం దేశ రైతాంగం ప్రయోజనాలకు విగాతం కలిగించడమే కాక వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు ధరాదత్తం చేయడం కోసం కుట్ర పన్నుతున్నాడని వారు విమర్శించారులి ఈ విధానాలను విరమిశీచు కోనట్లైతే రైతాంగం అగ్రహానికి మోడీ ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి పారిశ్రామిక యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి వి బి జి రామ్ జి పేరుతోని కేంద్ర ప్రయోజిత పథకం తీసుకురావడం గ్రామీణ పేదల పొట్ట కొట్టడమేనని ఆయన విమర్శించారులి మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దరాదత్తం చేయడం కోసం చాలా చురుకుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నదని అన్నారు. దేశంలోని ఘనులు, అడవులు, ప్రకృతి వనరులను ఇప్పటికే కార్పొరేట్ శక్తులకు పెద్ద ఎత్తున కట్టబెట్టారు. విద్యుత్తును కూడా ఆదానీ, అంబానీ లాంటిపారిశ్రామికవేత్తలకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే విద్యుత్ బిల్లును తీసుకొచ్చాడని ఆయన విమర్శించారు. పేదలకురైతాంగానికి మొత్తం రాష్ట్రప్రయోజనాలకే విఘాతం కలిగించే విద్యుత్ బిల్లును వ్యతిరేకించవలసిన రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం అడుగులకు మడుగులోత్తడానికి పూనుకొని విద్యుత్ బిల్లును రాష్ట్రంలో అమలు చేయడం కోసశీ ప్రయత్నం చేస్తున్నాడని అందులో భాగమే రాష్ట్రంలో మూడవ డిస్కం తీసుకొస్తున్నాడని అన్నారు. ఈ విధంగా రైతులు పారిశ్రామిక కార్మికులు వ్యవసాయ కూలీల ప్రయోజనాలను దెబ్బ కొట్టి పెట్టుబడిదారుల ఖజానా నింపడం తన కార్యక్రమంగా మోడీ పెట్టుకున్నాడని అందులో భాగమే రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు అని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేకమైన విధానాలకు వ్యతిరేకంగా పట్టణ కార్మికులు, గ్రామీణ రైతు వ్యవసాయ కూలీలు సంఘటితంగా ఉద్యమాలు కొనసాగించాలని అందులో భాగమే ఆగస్టు 10న జైలు నింపే కార్యక్రమాన్ని మూడు సంఘాలు చేపట్టాయని ఈ కార్యక్రమాన్ని మూడు సంఘాల కార్యకర్తలు సవాల్గా స్వీకరించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్ని సమీకరించాలని ప్రభుత్వం మెడలు వంచైన ఈ విధానాలను వెనక్కి తీసుకునే విధంగా ఉద్యమాలు పెంపొందించాలనికోరారు. ఈ కార్యక్రమం లో సి ఐ టియు జిల్లా నాయకులు ఎ. బుచ్చన్న,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు, విజయమ్మ,సంధ్యారాణి, భారతీయుడు,రాణి. ఖాజా మైను,పోలన్న, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు శ్రీనిధి పథకం

శ్రీ నిధి ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలి,

వసూలు చేసిన డబ్బులు బ్యాంకుకు కట్టకుండా దుర్వినియోగం చేసిన,

మోసం చేసిన వారి నుండి రెవెన్యూ రికవరీ యాక్ట్

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**అమరచింత, ఆగస్టు 7, (నినాదం):** స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు, వడ్డీ వ్యాపారాలను అరికట్టడానికి ప్రభుత్వం తక్కువ వడ్డీ తో శ్రీనిధి పథకం ద్వారా రుణాలను అందజేస్తుందని అందువల్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం మేరకు రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ సి సమావేశ మందిరంలో శ్రీ నిధి జోనల్ మేనేజర్ టి.వి.రవి కుమార్ ఆధ్వర్యంలో ఎ.పి.యం., గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బందితో ఏర్పాటు చేసిన శ్రీనిధి సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో ఎన్ని రుణాలు గ్రౌండింగ్ చేశారు, రికవరి ఎంత చేశారు అనే వివరాలను జోనల్ మేనేజర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. జోనల్ మేనేజర్ రవి కుమార్ వివరిస్తూ జిల్లాలో ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు, పురపాలికల్లోని మహిళా సంఘాల సభ్యులకు యూనిట్లు మంజూరు చేస్తూ రుణాలు మంజూరు చేయడం జరిగిందని కానీ మంజూరు చేసిన రుణాలు తిరిగి చెల్లించే విషయంలో వనపర్తి జిల్లా చాలా వెనుకబడి ఉన్నామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ రుణాలు పొందిన స్వయం సహాయక సంఘాల నుండి డబ్బులు తిరిగి బ్యాంకుకు కట్టే విధంగా ఎ.పి.యం లు, వి.ఒ లు చర్యలు తీసుకోవాలని సూచించారు. రుణాలు మొండి బకాయిల కింద మారకుండా చూసుకునే బాధ్యత వి.ఓ లు తీసుకోవాల న్నారు. స్వయం సహాయక సంఘంలో కొందరు మొండి బకాయిలు గా మారితే మిగతా సభ్యులకు బ్యాంకులు రుణాలు ఇవ్వరని అప్పుడు ఇతర మహిళలకు రుణాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలియజేశారు. కొందరు వి.ఓ లు స్వయం సహాయక సంఘాల సభ్యుల నుండి రుణాలు వసూలు చేసి బ్యాంకుకు చెల్లించకుండా దుర్వినియోగం చేసినారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ అలాంటి వారి పై రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు చేసి క్రిమినల్ కేసు పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఆగస్టు 14 లోగా కనీసము ఒక జత అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏటీఎంలను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల టైలర్లు కొంతమంది పాఠశాలకు వెళ్లి విద్యార్థులు బట్టల కొలతలు తీసుకోకుండానే కుట్టి పోస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలా చేయడంవల్ల విద్యార్థులకు బట్టలు సరిపోక పోగా అవి నిరుపయోగంగా మారుతాయని చెప్పారు. అందువల్ల టైలర్లు కచ్చితంగా పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల కొలతలు తీసుకొని కొలతల ప్రకారమే బట్టలు కుట్టాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, ఇంచార్జి పి.డి డి ఆర్ డి ఓ రామమహేశ్వర రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర, ఎపిడి సరోజ, ఎపియం లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం

మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ: ఆడెపు నాగార్జున మాదిగ కరిగెళ్ల దశరథం మాదిగ




**బిజినపల్లి మండలం ఆగస్టు 7 (నినాదం):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా సర్కిల్‌లో శుక్రవారం ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్--ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి ఆడెపు నాగార్జున మాదిగ హాజరై మాట్లాడారు. ఆగస్టు 7, 2004న పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారుల కోసం చేపట్టిన ఉద్యమం ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జరిగిన ఆ ఉద్యమం వేలాది నిరుపేద కుటుంబాలకు ఆశాజ్యోతిగా నిలిచిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో పేద కుటుంబాలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్సలు ఉచితంగా అందుతున్నాయని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మండల ఇన్‌చార్జి నల్లికంటి నాగయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి అరికెల రమేష్ మాదిగ, అనిల్ కుమార్ గౌడ్, మంగి రాజేష్, నాగరాజు, యాకోబు, మల్లెపోగు శ్రీశైలం, గడ్డం విజయ్, నిర్జింత భాస్కర్, నల్లికంటి మల్లేష్, కానాపూర్ ఉషన్న, కట్నాల శివ, మహేష్, మంగి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు కరిగళ్ల దశరథం మాదిగ అధ్యక్షత వహించారు.

## జిల్లా జనగణన హ్యాండ్‌బుక్‌ను అత్యంత ప్రామాణికంగా రూపొందించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






**అమరచింత, ఆగస్టు 7, (నినాదం):** జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డీసీహెచ్‌బీ)ను అత్యంత ప్రామాణికంగా,నాణ్యతా ప్రమాణాలతో రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీ పైజనగణన సంచాలకులు భారతి హొలికేరి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. వనపర్తి జిల్లాకలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ తోకలిసి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీసీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగాజనగణన సంచాలకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ప్రత్యేకజిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా జనగణనహ్యాం డ్‌బుక్‌లో జనాభా, సామాజిక, ఆర్థిక, పరిపాలనా, మౌలిక వసతులకుసం బంధించిన సమగ్ర సమాచారాన్ని పొందుపరుస్తామని చెప్పారు. భవిష్యత్తు ప్రభుత్వ విధానాల రూపకల్పన, అభివృద్ధి ప్రణాళికలు, పరిశోధనలు, జనగణనవిశ్లేషణలకు ఈ హ్యాండ్‌బుక్ కీలక ఆధార పత్రంగా ఉపయోగపడు తుందనిపేర్కొన్నారు. ప్రతి శాఖ నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరించి, రెవెన్యూగ్రామం, పట్టణ స్థాయి వరకు పూర్తి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. 2025 డిసెంబర్ 31 నాటికి అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మౌలిక వసతులు, శాఖలసమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకో వాలని సూచించారు. జిల్లా జనగణనహ్యాండ్‌బుక్‌లో పొందుపరిచే ప్రతి సమా చారం సంబంధిత శాఖల అధికారిక నమోదులఆధారంగా మాత్రమే ఉండా లని, సమాచారం సంపూర్ణంగా, ఖచ్చితంగా, ఏకరూపంగాఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8వరకు సమాచార సేకరణ, పరస్పర పరిశీలన చేపట్టాలని, ప్రతి పట్టికను సంబంధితశా ఖాధికారి, జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ విభాగం క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. గణాంకాల్లో పొరపాట్లు, ఖాళీ వివరాలు, పునరావృత నమోదులు లేకుండాజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాజనగణన హ్యాండ్‌బుక్ (డీసీహెచ్‌బీ)ను అత్యంత ప్రామాణికంగా, నాణ్యతాప్రమాణాలతో రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగాజిల్లాలో సెన్సస్ కు సంబంధించి ఎన్యూమరేటర్లకు హానరోరియం కూడా అందజేయడంజరిగిందని తెలిపారు. సమావేశంలో సిపిఓ హరికృష్ణ, జెడ్పి సీఈఓ యాదయ్య, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

అర్హులైన లబ్ధిదారులు అవసరమైన ధ్రువపత్రాలతో

గామ పంచాయతీల్లో దరఖాస్తు చేసుకోవాలి ఎంపీడీఓ కథలప్ప



**బిజినపల్లి మండలం ఆగస్టు 7 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం కొత్తగా వితంతు, ఒంటరి మహిళలు, వికలాంగులు, చేనేత కార్మికులు, కల్లు గీత కార్మికులకు సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేసేందుకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించినట్లు ఎంపీడీఓ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని గ్రామ పంచాయతీల ద్వారా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్, రేషన్ కార్డు, వితంతు పెన్షన్‌కు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, భూమి పాస్‌బుక్ (ఉంటే), రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు జతచేసి గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు. ఒంటరి మహిళలు అదనంగా తహసీల్దార్ జారీ చేసిన ఒంటరి మహిళ ధ్రువీకరణ పత్రం లేదా కోర్టు జారీ చేసిన విడాకుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చేనేత పెన్షన్‌కు సహాయ చేనేత అధికారి జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, కల్లు గీత కార్మికుల పెన్షన్‌కు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జారీ చేసిన ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా జతపరచాలని ఎంపీడీఓ సూచించారు. అర్హత కలిగిన లబ్ధిదారులందరూ నిర్ణీత గడువులోగా గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం

## తెలంగాణ జన సమితికే కేటాయించాలి

మహాకూటమి బలోపేతానికి టీజేఎస్‌కు అవకాశం

కల్పించాలి: మొసలి శ్యాం ప్రసాద్ రెడ్డి



**బిజినపల్లి మండలం ఆగస్టు 7 (నినాదం):** మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని మహాకూటమి (పొత్తు)లో భాగంగా తెలంగాణ జన సమితి (టీజేఎస్) పార్టీకి కేటాయించాలని తెలంగాణ జన సమితి రాష్ట్రకమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మొసలి శ్యాం ప్రసాద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కోరారు. శుక్రవారం బిజినపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జన సమితి కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కూడా ప్రజా సమస్యలు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, పట్టభద్రుల హక్కుల పరిరక్షణ కోసం పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని తెలంగాణ జన సమితికి కేటాయించడం ద్వారా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు తగిన గౌరవం దక్కుతుందని, అదే సమయంలో మహాకూటమి మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, రాష్ట్రనాయకత్వం ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని తెలంగాణ జన సమితి పార్టీకి కేటాయించాలని మొసలి శ్యాం ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## దళితుల ఇండ్ల కూల్చివేతను విరమించుకోవాలి

చేర్యాల మున్సిపల్ మిషనర్ ను ఆదేశించిన

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్



**చేర్యాల,ఆగస్టు 7 ( నినాదం):** చేర్యాల పట్టణంలో రోడ్డు విస్తరణ పేరుతో దళితుల ఇండ్లకూల్చివేతను వీర మించుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చేర్యాల మున్సిపల్ కమిషనర్ను ఆదేశించింది. ఇల్లు కోల్పోతున్న బాధితులు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయం హైదరాబాద్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ కు ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్పందించి చేర్యాల మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి దళితుల ఇండ్ల కుల్చివేత పై ఆరా తీశారు. దళితుల ఇండ్ల కూల్చివేతను మానుకోవాలని కమిషనర్ ఆదేశించగా కమిషనర్ స్పందిస్తూ కూల్చివేత ప్రతిపాదనలు ఏమీ లేవని చెప్పారు .దళితులు ఇండ్లను కూల్చివేయబమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితులు గుస్క వెంకటేశం అంజయ్య, గునిగంటి శివ తదితరులు పాల్గొన్నారు

## గడ్డిఅన్నారం డివిజన్‌లో

## వీధి కుక్కల సమస్యను పరిష్కరించండి.

అధికారులకు మద్దెల సునీల్ బాబు వినతిపత్రం



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 7,(నినాదం):** గడ్డి అన్నారం డివిజన్‌లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సునీల్ బాబు అధికారులను కోరారు. శుక్రవారం తార్నాకలోని వెటర్నరీ కార్యాలయాన్ని సందర్శించి డిప్యూటీ వెటర్నరీ డైరెక్టర్ కి వీధి కుక్కల సమస్యపై వినతిపత్రం అందజేసారు. డివిజన్ లో విధి కుక్కల సమస్య ఎక్కువగా ఉందని, ముఖ్యంగా రోడ్లపై నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలు, ఆటోల సీట్ కవర్లను చింపివేయడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి ప్రజలకు నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. అలాగే చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు వీధుల్లో సంచరించేందుకు భయపడే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని వీధి కుక్కలను తక్షణమే పట్టుకొని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వై.వి. కృష్ణారెడ్డి, మహేష్, డింపు తదితరులు పాల్గొన్నారు.

శనివారం, తెలంగాణ
8 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ప్రజా సంక్షేమానికి నిర్వచనం కాంగ్రెస్ ప్రభుత్వం

### రాష్ట్ర టాడి కార్పొరేషన్ వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్



**అమరచింత, ఆగస్టు 7, (నినాదం):** ప్రజా సంక్షేమానికి నిర్వచనం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర టాడికార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం వనపర్తిజిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్, తో కలిసి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 62 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 62 లక్షల పైచిలుకు చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో అమరచింత మండలానికి అనేక సంక్షేమ పథకాలు మంజూరెంయినట్లు తెలిపారు. మండలంలో 300 ఇందిరమ్మ ఇండ్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామన్నారు. ఇండ్లు మంజూరు చేయడమే కాకుండా అవి నిర్మించుకునేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించామన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మొత్తం నియోజకవర్గానికి దాదాపు 1800 కోట్ల రూపాయలు సంక్షేమం కోసం ఖర్చు చేసినట్లు తెలిపారు. అమరచింత మండలానికి ఏమేమి కావాలో ఎప్పటికీ ఎస్టిమేషన్ వేసి ఆ ప్రకారంగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎంపీడీవో కార్యాలయానికి నాలుగు పర్యాయాలు అద్దె కట్టలేదని తాళాలు వేసిన చరిత్ర ఉందన్నారు. ప్రభుత్వ భవనాల్లోకి ప్రభుత్వ కార్యాలయాలను మార్చి సమస్యకు పరిష్కారం చూపమన్నారు. మంత్రి వాకిట శ్రీహరి ఆధ్వర్యంలో అమరచింత మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి ముదిరాజు రమేష్, పట్టణ అధ్యక్షులు రవికాంత్, మాజీ పట్టణ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి అరుణ్ కుమార్, జగన్ రెడ్డి, జింక రవి, ధర్మపురం శ్రీనివాసులు,కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: కేఎల్ఆర్, డీబీఆర్

### – ప్రజల కోసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలి.



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 7, (నినాదం):** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి (కేఎల్ఆర్, డీబీఆర్) అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం రామకృష్ణాపురం, ఎన్టీఆర్ నగర్, సరూర్ నగర్ డివిజన్ ముమ్మరంగా కొనసాగుతున్న కార్యక్రమంలో కేఎల్ఆర్, డీబీఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని మహేందర్ యాదవ్, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ చిలుక ఉపేందర్ రెడ్డి, నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పిడి లింగస్వామి గౌడ్, తలాటి రమేష్ నేత,దుబ్బాక శేఖర్, రాజు నాయక్,మహమ్మద్, నబీ, రేణుక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ప్రాజోలామ్‌తో కల్తీ చేసిన కల్లు విక్రయం

### – ఇద్దరు నిందితుల అరెస్ట్

### 60 కల్లు సీసాలు,2 మొబైల్ ఫోన్లు స్వాధీనం వివరాలు వెల్లడించిన ఎల్లారెడ్డి సీఐ డి.రాజారెడ్డి.



**కామారెడ్డి రూరల్,ఆగస్టు 07 ( నినాదం ) :** విశ్వసనీయ సమాచారం మేరకు 06-08-2026న ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లుట్ల గ్రామంలో ఎస్సై బాల సుబ్రమణ్యాచారి ఆధ్వర్యంలో పోలీసులు ఓ కల్లు దుకాణంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో దుకాణంలో ఉన్న కల్లు విక్రేత సాతెల్లి నాగేశ్వర్ గౌడ్ను అదుపులోకి తీసుకుని,వినియోగదారులకు విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన 60 కల్లు సీసాలను స్వాధీనం చేసుకున్నారు.ప్రాథమిక విచారణలో కల్లులో ఆల్ప్రాజోలామ్ అనే మత్తు పదార్థాన్ని కలిపి విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. అదే సమయంలో దుకాణంలో కల్లు సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులకు నిర్వహించిన ప్రాథమిక డ్రగ్ టెస్టులో బెంజోడయాజెపైన్ పాజిటివ్గా తేలింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో కూడా (బెంజోడయాజెపైన్) పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దర్యాప్తును కొనసాగించిన పోలీసులు 07-08-2026న కల్లు దుకాణం లైసెన్స్ హోల్డర్ మాసాని మాస గౌడ్ను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో తన కల్లు దుకాణం లైసెన్స్ను సంవత్సరానికి రూ. 2,50,000/-కు నాగేశ్వర్ గౌడ్‌కు లీజుకు ఇచ్చినట్లు వెల్లడించాడు. లైసెన్స్‌పై నాగేశ్వర్ గౌడ్ కల్లు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో నిర్ధారణ అయింది. ఈ కేసులో పోలీసులు 60 కల్లు సీసాలు,రెండు మొబైల్ ఫోన్లు మరియు ఇతర సంబంధిత ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నట్లు ఎల్లారెడ్డి సీఐ డి.రాజారెడ్డి తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి మత్తు పదార్థాలు కలిపిన కల్లు లేదా ఇతర ఆహార పదార్థాలు,పానీయాలను విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కామారెడ్డి జిల్లా పోలీసులు ప్రజలను కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చేనేత కార్మికులకు పని కల్పిస్తాం..!

### సంఘం అభివృద్ధికి అందరూ సహకరించాలి: చేనేత సహకార సంఘం అధ్యక్షుడు అంకం మధు

**దుబ్బాక ప్రతినిధి, ఆగస్టు 7(నినాదం):** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని దుబ్బాక చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చేనేత సహకార సంఘం అధ్యక్షుడు అంకం మధు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి చేతినిండా ఉపాధి కల్పించేందుకు సంఘం కృషి చేస్తుందని తెలిపారు. చేనేత రంగం ఎన్నో కుటుంబాలకు జీవనాధారమని, ప్రస్తుతం పని లేక అనేక మంది నేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాంటి పరిస్థితులను అధిగమించి వారికి నిరంతర ఉపాధి కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు విదేశీ వస్త్రాలకు బదులుగా స్వదేశీ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. చేనేత వస్త్రాల వినియోగం పెరిగితేనే నేత కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని తెలిపారు. నేటి కాలంలో విదేశీ వస్త్రాల వినియోగం పెరగడంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రతి ఒక్కరూ చేనేతకు అండగా నిలవాలని కోరారు. చేనేత సహకార సంఘం అభివృద్ధికి సభ్యులందరూ ఐక్యంగా పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ప్రతి చేనేత కార్మికుడికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా సంఘం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో



పద్మశాలి సంఘం అధ్యక్షుడు జిందం గాలయ్య, చేనేత సహకార సంఘం నాయకులు గాజుల భాస్కర్, గాజుల తిరుపతి, చెరుకు కాశయ్య, బింగి రవి, సుదర్శన్తో పాటు పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# పుల్కల్ గ్రామ భద్రతకు 28 సీసీ కెమెరాల ఏర్పాటు

### ప్రజల భద్రతే లక్ష్యంగా. గ్రామస్తుల భాగస్వామ్యంతో నిఘా వ్యవస్థ పటిష్టం





ట్రాఫిక్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై అవగాహన.

**కామారెడ్డి రూరల్,ఆగస్టు 07 ( నినాదం ) :** కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు,బిచ్కుంద మండలంలోని పుల్కల్ గ్రామంలో ప్రజల సహకారంతో 28 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. డీఎస్పీ ఆధ్వర్యంలో బిచ్కుంద సీఐ మరియు ఎస్ఐ సమక్షంలో గ్రామ సర్పంచ్ సంతోష్ పటేల్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజల సహకారంతో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలోని ప్రధాన రహదారులు,కూడళు ,ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు,జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలు పూర్తిగా కవర్ అయ్యే విధంగా కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో నిరంతరం నిఘా కొనసాగిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల కదలికలను గుర్తించేందుకు వీలవుతుంది.

**నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం.**

సీసీ కెమెరాలు నేరాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ అధికారులు తెలిపారు. దొంగతనాలు,గొడవలు,రోడ్డు ప్రమాదాలు,ఇతర నేర సంఘటనలు జరిగినప్పుడు నిందితులను త్వరితగతిన గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాల దృశ్యాలు కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ,మహిళలు,వృద్ధులు మరియు ప్రజల భద్రత,అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల వేగవంతమైన స్పందనకు కూడా సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి గ్రామం సీసీ కెమెరాల నిఘాలో ఉంటే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని అన్నారు.

ఈ సందర్భంగా డీఎస్పీ గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు,సైబర్ నేరాల నివారణ,మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలను పాటిస్తూ,నేరాల నియంత్రణలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో భద్రతా వ్యవస్థను పటిష్టం చేయడం అభినందనీయమని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. పుల్కల్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర గ్రామాలు కూడా ప్రజల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని తమ గ్రామాల భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్,ఎస్ఐ రాజు,గ్రామ సర్పంచ్ సంతోష్ పటేల్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆషాఢం చివరి శుక్రవారం పెబ్బేరు ఆలయాల్లో భక్తి వెల్లివిరిసింది


### వాసవీమాతకు జంభీరాలంకరణ

### – లలితా త్రిపురసుందరీ దేవికి శాకాంబరీ దేవి అలంకరణ

**పెబ్బేరు, ఆగస్టు 07 (నినాదం):** ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోనిఆలయాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి. శ్రీ-శ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్ల దివ్య దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిఆలయంలో ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని జంభీరాలంకరణ (నిమ్మకాయల అలంకరణ)లో అత్యంత సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులు కిట్టు స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామునే అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అర్చనలు, పూజలు, మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. చిన్నమ్మవారి ఉత్సవమూర్తిని ఆర్యవైశ్య మహిళలు సాంప్రదాయ బద్ధంగా అలంకరించగా, ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. సాయంత్రం కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం, వాసవి మాతా పారాయణం నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తిని పలకిలో కొలువుదీర్చి ఆలయ ప్రాంగణంలో పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మహిళలు, యువతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

### శాకాంబరీ దేవి అలంకరణలో శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి దర్శనం

ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి అమ్మవారిని శాకాంబరీ దేవి అలంకరణలో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించి విశేష పూజలు చేశారు. అనంతరం పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు,పుష్పాలతో శాకాంబరీ దేవి స్వరూపంలో అమ్మవారిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. శాకాంబరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో నిండిపోగా, ఆలయ నిర్వాహకులు భక్తులకుతీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహంతో, భక్తిపారవశ్యంతో కొనసాగింది.





# యజ్ఞ-యాగాలు సమాజ శాంతికి దోహదం: ఎమ్మెల్యే కసిరెడ్డి



**ఆమనగల్లు, ఆగస్టు 7, (నినాదం):** యజ్ఞ యాగాలు సమాజ శాంతి స్థాపనకు దోహదపడతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం హనుమాన్ నగర్ లో ఉమా శంకర్ పద్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన శత చండి సప్త శతి మహాయాగం యజ్ఞ--యాగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ దైవ కార్యక్రమాలు మానవాళి సన్మార్గ పురోగమనానికి, శాంతి స్థాపనకు ఉపకరిస్తాయి అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి సాధించాలని వేడుకున్నారు. దైవ కార్యక్రమాలకు, పురాతన ఆలయాల పునరుద్ధరణకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నారాయణరెడ్డి పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, డిసిసి కార్యదర్శి కల్లు వెంకటరమణారెడ్డి, వెంకటేశ్వరరావు, బిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వేద పండితులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు




**మహాదేవపూర్ ఆగస్టు 7, (నినాదం);** తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు అన్నారు. శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మహాదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మహాదేవపూర్ 8 వా అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని , పిల్లలకు ఎన్నో పోషకాలు అందించి ఆరోగ్యంగా ఉంచుతాయని ఆయన అన్నారు. స్థానిక సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు ఒక టీకా లాగా పనిచేస్తాయని, రెండున్నర సంవత్సరాల వరకు బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బిడ్డ ఎదుగుదలలో ఎంతో తోడ్పడతాయని ఆమె తెలిపారు. సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు ఈవో స్పందన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## లక్ష గాజుల పూజ మహోత్సవంలో చిలుక దంపతులు



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 7,(నినాదం):** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్కెపురం డివిజన్ పరిధిలోని శ్రీ రామకృష్ణా పురం గల శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆషాఢ మాస చివరి శుక్రవారం సందర్భంగా లక్ష గాజుల పూజా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవ వేడుకల్లో చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దుర్గా మల్లేశ్వర అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ ఉమా రాణి,దేవాలయ మాజీ చైర్మెన్ తలాటి రమేష్ నేత, జగిని రమేష్, పెద్దవూర సైదులు, వెంకటేష్ గుప్త, బొడ్డుపల్లి మహేందర్, విజయ లక్ష్మి, సంతోష్, నవీన్, పాండు, నాగేష్, సాయి కుమార్, విద్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రారంభించిన కాంగ్రెస్




**కొడంగల్, ఆగష్టు 07(నినాదం):** ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని కొడంగల్ నియోజకవర్గం లోని దౌల్తాబాద్ మండలంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ధారాసింగ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీలు మరియు ప్రత్యేక ఓటర్ మ్యాపింగ్ నమోదు కార్యక్రమం పై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఓటర్లను ప్రత్యేక శ్రద్ధతో నమోదు చేయించాలని ధారాసింగ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఇన్చార్జి శ్రీనివాస్ గౌడ్, కళల్ చంద్రశేఖర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గత్ప వెంకట్రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుర వెంకట రాములు, మరియు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో ఘనంగా "మదర్ సాల్" కార్యక్రమం.

### కార్యక్రమంలో పాల్గొన్న కొలను హనుమంతరెడ్డి.



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (నినాదం):** బాచుపల్లి గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన "మదర్ సాల్" (మదర్సా) కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో సోదరభావం, ఐక్యత, శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, మాజీ సర్పంచులు సుధాకర్, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, బిక్కన్ షా, కొలన్ యుద్ధం రెడ్డి,గోపాల్ రెడ్డి, జనార్ధన్, ఎస్.డి సాలీమ్, ఎస్.డి సాలీమ్ అక్బర్, ఫారూఖ్,చాంద్, అక్బర్, ఖాజా,శంకర్ రెడ్డి, జీతూ మాధవ్ రెడ్డి, సి.ఏచ్. జీతయ్య, కె. జీతయ్య, ఆగం శంకర్, వెంకటేష్,ఉదం రెడ్డి, జి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


### ఎమ్మెల్యే సహకారంతో బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



**కల్వకుర్తి ఆగస్టు 7 (నినాదం):** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామ అభివృద్ధికి కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో కోటి యాభై లక్షల రూపాయలతో పడకల్ అప్పన్న చెరువు నుండి లింగరావుపల్లి గ్రామం వరకు బీటి రోడ్ 1.4మీటర్స్ మరియూ 0.400మీటర్స్ సీసీ రోడ్డు మంజూరు కావడం జరిగింది. ఇట్టి విషయం పట్ల గ్రామస్తులు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పనులు జరుగుతున్నందున రోడ్డు పనులు పర్యవేక్షించిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ భూత్కూరి వెంకట్ రెడ్డి బాల్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఎలమంద రెడ్డి రాజేష్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

### స్నేహ సొసైటీలో వైభవంగా బోనాల జాతర




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తారక రామనగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి అంధుల ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం బోనాల జాతర వైభవంగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలతో అంగరంగ వైభవంగా బోనాల జాతర కొనసాగింది. స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్ స్ట్రక్షన్ భవనం నుండి సమీపంలోని పోలేరమ్మ ఆలయం వరకు బోనాలతో నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ బోనాల జాతర కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ జరీనా ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లు వివిధ వేషధారణలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసంలో శుక్రవారం చివరి రోజు కావడంతో బోనాల జాతర ఆకట్టుకుంది. ఈ బోనాలకు స్నేహ సొసైటీ కార్యదర్శి, ప్రిన్సిపాల్ ఎస్. సిద్దయ్య, ఎస్ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ ఆషాడ మాసంలో బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. స్నేహ సొసైటీలో గత 2014 నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ పండుగగా బోనాలను జరుపుకుంటున్నారని, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ బోనాల కార్యక్రమంలో మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం, స్నేహ టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రామ్ మేనేజర్ శివ , ఎం అండ్ ఇ విజయ్ , జి ఎన్ ఎం మౌనిక , శివసత్తులు వంశీ ప్రియ, సూచి, లాస్య, పోతరాజు నరహరి బోనం ఎత్తగా ట్రాన్స్ మహిళలు జరీనా, శ్యామల స్నేహసొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నవదుర్గ మాత ఆలయంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ దంపతుల పూజలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం) :** జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ నవదుర్గ మాత ఆలయంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి ఈశ్వరి - సుమన్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి విశేష అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులు, ఉద్యోగులు, ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పెద్ద సంఖ్యలో వచ్చిన వారికి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నెత్తికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు సంజీవయ్య, జాఫర్ హుస్సేన్, పద్మ, అర్బన్ యూనిట్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, కార్యదర్శి మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్, గురుచరణ్, స్వామి, విజయలక్ష్మి, మంగమ్మ, గీతారెడ్డి, శరణ్య, టీఎన్జీవో ముఖ్య సలహాదారు వనమాల సుధాకర్‌తో పాటు వివిధ శాఖల ఉద్యోగులు, జిల్లా ప్రజలు పాల్గొన్నారు.

### ఓబీసీ జాతీయ మహాసభకు తరలిన జిల్లా బీసీ నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం) :** బెంగళూరులో నిర్వహించిన 11వ ఓబీసీ జాతీయ మహాసభల్లో నిజామాబాద్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లాలో బీసీ చైతన్యం అధికంగా ఉందని, దేశంలో ఎక్కడ బీసీలకు సంబంధించిన కార్యక్రమాలు జరిగినా జిల్లా నుంచి పెద్ద ఎత్తున పాల్గొని తమ గళాన్ని వినిపించడం ఆనందంగా ఉందని జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. మండల్ కమిషన్ సిఫార్సుల అమలు ద్వారా బీసీలకు రిజర్వేషన్లు అమల్లోకి వచ్చిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏడాది నిర్వహించే జాతీయ మహాసభల్లో ఈసారి కూడా జిల్లా నుంచి విశేషంగా హాజరయ్యారు. బీసీల హక్కులు, అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో కరిపె రవీందర్, కొయ్యాడ శంకర్, మాడవేడి వినోద్ కుమార్, చంద్రకాంత్, శ్రీలత, ఆర్టీసీ శ్రీనివాస్, చంద్రమోహన్, భూమన్న, రవి, బాలన్న శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖచ్చితమైన గణాంకాల సేకరణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జనగణన హ్యాండ్‌బుక్--2027 సమాచార సేకరణను గడువులోగా పూర్తి చేయాలి
- నాగర్ కర్నూల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ ఆగస్ట్ 7 (నినాదం):** దేశ జనగణన కార్యక్రమంలో భాగంగా రూపొందిస్తున్న జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డి సి హెచ్ బి) కోసం జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, మౌలిక వసతులు, జనాభా వివరాలను నిర్దేశిత గడువులోగా సేకరించాలని తెలంగాణ రాష్ట్ర జనగణన కార్యకలాపాల డైరెక్టర్ (డీసీఓ) భారతి హెల్లికేరి ఆదేశించారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్లు,జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్లు చెన్నయ్య దేవ సహాయం, సిపిఓ సుజాత, సంబంధిత శాఖల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతి హోళికేరి మాట్లాడుతూ, ..... తెలంగాణలోని అన్ని జిల్లాలు,జీహెచ్ఎంసీలకు తొలి సరిగా జనగణన హ్యాండ్‌బుక్‌లు రూపొందిస్తున్నామని తెలిపారు. గ్రామ,పట్టణ స్థాయిలో సమగ్ర సమాచారాన్ని అందించే ఈ హ్యాండ్‌బుక్‌లు ప్రభుత్వ విధానాల రూపకల్పన, అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కీలక ఆధారంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమావేశమైన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, ..... తెలంగాణలో తొలిసారిగా ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపొందిస్తున్నామని, జిల్లాకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఒకే గ్రంథంలో పొందుపరచడం ద్వారా ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అందువల్ల అన్ని శాఖలు సమన్వయంతో సమాచారాన్ని ఖచ్చితత్వంతో సేకరించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. జనగణన హ్యాండ్‌బుక్--2027కు సంబంధించిన సమాచారాన్ని ఖచ్చితత్వంతో సేకరించి నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఆదేశించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణానికి సంబంధించిన జనాభా, విద్య, అక్షరాస్యత, ఎస్సీ, ఎస్టీ తదితర గణాంకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు అభివృద్ధి ప్రణాళికల అమలుకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక గ్రామ గణాంక అధికారులు, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పట్టణ గణాంక అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి గణాంకాలను సరిపోల్చి నమోదు చేయాలని సూచించారు. సమాచార సేకరణలో ఎలాంటి లోపాలు లేదా అవకతవకలకు తావు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదీలోగా గ్రామీణ, పట్టణ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సమాచార సేకరణను పూర్తి చేయాలని, అనంతరం వచ్చేనెల 8వ తేదీలోగా సంబంధిత అధికారులు సమాచారాన్ని పరిశీలించి వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్‌లైన్ నమోదు సమయంలో సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్‌కు తహసీల్దార్లు చార్జ్ అధికారులుగా వ్యవహరిస్తారని, హ్యాండ్‌బుక్‌లోని అన్ని అంశాలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని, హ్యాండ్‌బుక్‌లోని పార్ట్--ఏలో గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన సాధారణ వివరాలు, పార్ట్--బిలో గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన సమగ్ర గణాంక వివరాలు పొందుపరుస్తామని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

**కల్వకుర్తి, ఆగస్టు 7 (నినాదం):** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన నెంట వెంకటేష్ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ



కడల సంతోష మల్లేష్ , మాజీ ఉప సర్పంచ్ మదన్ మోహన్ రావు విజయ డైరీ అధ్యక్షుడు కంకల శ్రీశైలం , వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, తదితరులు పాల్గొన్నారు

### ఏంఎన్‌కెఎల్ ఎత్తిపోతల పథకంపై సిట్ విచారణ జరపాలి

- -ముంపు గ్రామాలను ప్రత్యేక కమిటీతో గుర్తించాలి
- -బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుభాష్

**నారాయణ పేట ప్రతినిధి, ఆగస్టు 6, (నినాదం):** నారాయణపేట జిల్లా కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా జయమ్మ చెరువు భూ సేకరణ విషయంలో పేరపళ్ళ ప్రభుత్వ భూముల అంశంపై సిట్‌తో విచారణ జరిపించాలని, ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురయ్యే గ్రామాలను ప్రత్యేక కమిటీ ద్వారా గుర్తించాలని బీఆర్ఎస్ దామరగిద్ద మండల అధ్యక్షుడు సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దామరగిద్ద మండలంలో నిర్మిస్తున్న రెండు రిజర్వాయర్ల వల్ల మండల ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కాన్ కుర్తి రిజర్వాయర్ కారణంగా సుమారు 1,200 ఎకరాలు, లక్ష్మీపూర్ రిజర్వాయర్ కారణంగా 500 ఎకరాల భూమి ముంపునకు గురవుతున్న ప్పటికీ, దామరగిద్ద మండలానికి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దామరగిద్ద మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువుల కట్టలను మరమ్మతు చేసి చెరువుల



పుడుకలను తొలగించి మండలంలోని రిజర్వాయర్ల ద్వారా నీటిని చెరువులను నింపి రైతులకు సాగు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పక్కన ఉన్న ముంపు గ్రామాల సమస్యలను ప్రత్యేక కమిటీతో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గట్రెడ్‌పల్లి రాంరెడ్డి, ఉడుమలగిద్ద భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సంస్కృతికి బోనాల ఉత్సవాలే నిదర్శనం

**జవహర్ నగర్ ఆగస్టు 7 (నినాదం):** గ్రామ దేవతలను పూజించి బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమని మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ లోని జైశ్రీరామ్ నగర్ కాలనీలో అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శాంతి కోటేష్ గౌడ్ మల్లెపూల శ్రీకాంత్ బల్లి శ్రీనివాస్ సదానందం కుతది సాయి కుమార్ చింతల శ్రీనివాస్ కృష్ణ గౌడ్ జమాల్ నవీన్ మాట్లా వినయ్ బొబ్బిలి మంజుల యాదగిరి గాజ్వెల్ శంకర్ నంగునూరు అశోక్ పొలాస కిరణ్ అబ్బాగోని రాజు జడల బాలకృష్ణ మంద ఆనంద్ సాయి కిరణ్ ఒంటెద్దు వెంకటేష్ ప్రెసిడెంట్ ఆలయ నిర్మాణ ధర్మకర్త మాజీ గౌరవ అధ్యక్షులు ఉప్పు తల వెంకటేశ్వర్లు రవీందర్ రెడ్డి మల్లారెడ్డి సర్వే చారి యాకయ్య



చారి సోను కుమార్ ఏ వెంకటేష్ మైపాల్ రెడ్డి అంకారావు రాజేష్ లక్ష్మణ్ బ్రదర్స్ కనకయ్య శ్రీనివాస్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### బహుజన్ సమాజ్ పార్టీలో భారీ చేరికలు



**కొడంగల్, ఆగష్టు 07(నినాదం):** కొడంగల్ మండలం లోని పలు గ్రామాల్లో యువకులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరుతున్నట్లు,ప్రజల్లో మంచి స్పందన ఉన్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ యు.రమేష్ బాబు తెలిపారు.మండలం లోని నాగారం గ్రామంలో నూతన గ్రామకమిటి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడుగా ఏర్పుల రాములు, ఉపాధ్యక్షులుగా నారాయణ, సాయిలు, ప్రధాన కార్యదర్శిగా సాయిరాజ్, సహాయ కార్యదర్శులు గా మొగులప్ప, మహేష్, కోశాధికారిగా రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కాశీనాథ్, శ్రీనివాస్, అరుణ్ కుమార్, అన్నారం సాయిలు, బైండ్ల శేంకర్, నాగారం వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

### జానకి నగర్‌లో మాజీ కార్పొరేటర్ పాదయాత్ర



**అల్వాల్, ఆగస్టు 7 (నినాదం):** జానకి నగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ సమస్య, రోడ్లు, గురించి మాజీ కార్పొరేటర్కు కాలనీవాసులు విన్నవించుకున్నారు. అధికారుల దృష్టికి తెచ్చి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీ వాసులకుతెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్, ప్రశాంత్, లింగారెడ్డి, అజిత్, పాల్గొన్నారు

### పిటిషన్లపై తక్షణ స్పందన ఉండాలి: ఎస్పీ




**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 7(నినాదం):** ప్రజలు అందించే ప్రతి పిటిషన్‌ను వెంటనే జజుచీలో నమోదు చేసి, ఫిర్యాదుదారుకు రశీదు అందించాలని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రిసెప్షన్ వర్టికల్ శిక్షణలో ఆయన మాట్లాడారు. పిటిషన్లను పెండింగ్‌లో ఉంచకుండా చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సైబర్ నేరాల బాధితుల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుత సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, సీఐ సంతోష్ కుమార్, రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థుల అభ్యున్నతికి అధ్యాపకులకు శిక్షణ ఎంతో కీలకం

- -జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం) :** విద్యార్థుల అభ్యున్నతికి అధ్యాపకుల శిక్షణ ఎంతో కీలకమని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ సూచించారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్లకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ పొందు




తున్న అధ్యాపకులతో మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడు విద్యార్థులను భావితరాలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపుతూ బోధన సాగించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల కోసం



నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన తొలి విడత (ఫస్ట్ స్పెల్) రెండు రోజుల శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులుమాట్లాడుతూ ఓరియంటేషన్ శిక్షణ తమ వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరచడం లో దోహదపడిందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి బోధించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడు తుందని అభిప్రాయపడ్డారు. మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్స్‌గా సివిక్స్ అధ్యాపకులు ప్రసాద్, ఎకనామిక్స్ అధ్యాపకురాలు యమున, శివరాజ్, తెలుగు అధ్యాపకురాళ్లు లావణ్య, విజయ, హిందీ అధ్యాపకులు భోజరాం, బాలాజీ అధ్యాపకులకు బోధనా నైపుణ్యాలు, ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ అందించారు. తెలుగు, హిందీ, సివిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులకు సంబంధించిన ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్, యూ-అబ్జర్వర్ ధర్మపాల్, జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు నర్సయ్యతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## రోడ్డు అక్రమాలపై అధికారులు కొరడా




**రాజంనగర్, ఆగస్టు 7 (నినాదం ):** నర్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని మరి చెట్టు జంక్షన్ నుండి పంచవటి కమాన్ వరకు రోడ్డును పూర్తిగా ఆక్రమణలకు గురై వాహనదారులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానికులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనికి శుక్రవారం నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు మధ్య రోడ్డును అక్రమణాలపై జెసిబి సహాయంతో 33 అక్ర మ కట్టడాలను గుడిసెలను అధికారులు పూర్తిగా తొలగించారు. రోడ్లను ఆక్రమించి కట్టడాల నిర్మిస్తే సహించేది లేదని డిసి హెచ్చరించారు. వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పతే ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## భృంగీ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ




**వికారాబాద్, ఆగస్టు 7(నినాదం ):** జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న బృంగీ ఇంటర్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కళాశాల చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్, మరియు కళాశాల సెక్రెటరీ ఏ ప్రమీల హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని జాతీయస్థాయి పోటీ పరీక్షలలో ర్యాంకులు సాధించడానికి ఉపయోగించాలన్నారు. విద్యార్థులు అందరూ కూడా సోదర భావంతో మెలగాలని భవిష్యత్తులో ఉత్తమమైన డాక్టర్లుగా, ఇంజనీర్ గా, ఐఏఎస్ ఐపీఎస్, అధికారులుగా రాజకీయ నాయకులుగా ఉన్నతమైనటువంటి స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ బిందుప్రియ, కళాశాల డైరెక్టర్ ఎం శివప్రసాద్, కుమారస్వామి, ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి రమాదేవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్లులో మత్తు మందు కలిపి విక్రయం
### -ఇద్దరు అరెస్ట్



**కామారెడ్డిప్రతినిధి, ఆగస్టు 7(నినాదం):** ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో కల్లులో ఆల్ప్రాజోలామ్ మత్తు పదార్థం కలిపి విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. దాడుల్లో 60 కల్లు సీసాలు, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ డి. రాజారెడ్డి తెలిపారు. కల్లు సేవించిన ఇద్దరికి డ్రగ్ టెస్టులో బెంజోడయాజెపైన్ (ధ్డీూ) పాజిటివ్‌గా తేలిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం
### -14వ వార్డులో క్లీన్ అండ్ గ్రీన్



**చేవెళ్ళ ఆగస్టు 07( నినాదం):-** మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం 14వ వార్డులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల అంతమ్మ, బేగరి జంగయ్య ఇళ్ల ముందు పాడుబడిన మట్టి ఇండ్లను కూల్చివేసి, పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఇళ్ల మధ్యలో పెరిగిన మొక్కల వల్ల పాములు, పందులు, కుక్కలు సంచరిస్తుండటంతో పాటు దోమల బెడద అధికంగా ఉందని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే స్పందించిన చైర్‌పర్సన్, కౌన్సిలర్ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా వారు కాలనీవాసులకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు..

## గ్రూపు సమావేశంలో ఘర్షణ..
### -ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**భీమదేవరపల్లి, ఆగస్టు 7 (నినాదం):** భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో మహిళా సంఘం సమావేశంలో రుణాల చెల్లింపుల అంశంపై తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో ఓ మహిళపై చెప్పుతో దాడి చేసి, బెదిరించినట్లు ఫిర్యాదు అందడంతో ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. కొత్తపల్లి గ్రామానికి చెందిన బోడస్వరూప వెలుగు నవచైతన్య మహిళా సంఘ సభ్యురాలు. సంఘ సభ్యులు మాసాని శంకర్ ఇంటి వద్ద గ్రూపు రుణాల లావాదేవీలపై చర్చిస్తున్న సమయంలో సభ్యురాలు దున్నపోతుల నాగమణిని రుణం త్వరగా చెల్లించాలని కోరినట్లు తెలిపారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో అదే గ్రూపుకు చెందిన సభ్యురాలు పోలు లలిత ప్రశ్నించగా, నాగమణి ఆమెపై చెప్పుతో దాడి చేసి, తలపై మట్టి పోసి దుర్భాషలాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అడ్డుకునేందుకు వెళ్లిన బోడస్వరూపపై కూడా చెప్పుతో దాడి చేయడంతో ఆమె చేతి మణికట్టుకు గాయమైందని, అంతేకాక చంపేస్తానంటూ బెదిరించినట్లు ఆరోపించారు.
బాధితురాలి ఫిర్యాదు మేరకు దున్నపోతుల నాగమణిపై ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నారు.

### ఐక్యత ఫౌండేషన్ సహకారంతో
# తాగునీటి నాణ్యతకు చర్యలు




**కల్వకుర్తి ఆగస్టు 7 (నినాదం):** తలకొండపల్లి మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోనీ వెల్జాల్ గ్రామ పంచాయతీ పరిధిలో జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వెల్జాల్ గ్రామ సర్పంచ్ వారణాసి రాములమ్మ, గ్రామ ఉప మల్లేష్,శివ విజయ లక్ష్మి, మరియు వార్డు సభ్యులు,కవిత, చెన్నకేశవులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడి, ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఎల్లప్పుడూ ఆయనకు రుణపడి ఉంటామని రానున్న రోజుల్లో ఆయనకు మా సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను చైర్మన్ సుశీకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ బిఆర్ఎస్ నాయకులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలి



**గద్వాల ప్రతినిధి ఆగస్టు 7 (నినాదం):** బి ఆర్ ఎస్ మరియు ఎమ్మార్పిఎస్ నాయకులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బి ఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు యోబు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుడు సంపత్ కుమార్, పచ్చర్ల కుమార్‌లను ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేశారు. గతంలో ఎమ్మార్పిఎస్ లో పనిచేసిన వారు నేడు రాజకీయ ప్రయోజనాల కోసం అదే ఉద్యమానికి చెందిన నాయకులపై కేసులు నమోదు చేయించడం బాధాకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు ఉందని, ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకు బి ఆర్ ఎస్ నాయకులు, ఎమ్మార్పిఎస్ ప్రజా సంఘాల నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడితే ప్రజలు తగిన సమయంలో సమాధానం చెబుతారని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు, పదవులు మారవచ్చని, కానీ ఉద్యమ స్ఫూర్తిని, తోటి పోరాట యోధులను లక్ష్యంగా చేసుకుని వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ప్రజల గొంతుకలను అక్రమ కేసులతో అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులపై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు లెనిన్ బాబు, వాబనగిరి రవి, ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 7:(నినాదం):** మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి అన్నారు. బోధన్ పట్టణంలోని 4,22,23,35వ వార్డులలో మహిళ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందించే చేయూతతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకు దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు పాషా, కౌన్సిలర్లు రామరాజు, ఆదినారాయణ, డబ్బు,మన్నన్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం





**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 7:(నినాదం)** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని బోధన్ మున్సిపల్ చైర్పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి అన్నారు. బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బోధన్ ప్రాజెక్ట్ స్థాయి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని సూచించారు. ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని, ఏడవ నెల నుండి అనుబంధ పోషకాహారం తో పాటు తల్లిపాలను కొనసాగించాలని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువులకు సంపూర్ణ పోషకాహారం అందడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. సమాజంలో తల్లిపాల ప్రాముఖ్యతను అవగాహన కల్పించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సిడిపిఓ నందిని, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విద్య, అంగన్వాడీ టీచర్లు, తతలు పాల్గొన్నారు.

## 'ఎకో సెన్స్'తో పర్యావరణ పరిరక్షణకు సాంకేతికత వినియోగించాలి: కలెక్టర్



**కామారెడ్డిప్రతినిధి, ఆగస్టు 7(నినాదం):** గర్గుల్ జెడ్పీహెచ్ఎస్‌లో 'ఎకో సెన్స్' ప్రాజెక్టుపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణకు ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. రాస్ప్‌బెర్రీ పై సాంకేతికతతో పక్షుల ధ్వనులను గుర్తించి రియల్‌టైమ్‌లో పర్యవేక్షించే విధానంపై ఉపాధ్యాయులు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని అన్ని అటల్ టింకరింగ్ ల్యాబ్ పాఠశాలల్లో ఇలాంటి ప్రాజెక్టులను విస్తరించాలని కలెక్టర్ ఆదేశించారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష
### - ఎంపీడీవో విజయలక్ష్మి

**కోడేరు జూలై 7 (నినాదం ) :** తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని ఎంపీడీవో విజయలక్ష్మి మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నాడు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా అని బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని ఆమె సూచించారు తల్లిపాలు తాగించడంలో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కృష్ణవేణి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏఎన్ఎం చంద్రకళ అంగన్వాడి టీచర్లు గర్భవతులు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 7:(నినాదం):** రుద్రూర్ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆవరణలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు లోల శంకర్ మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిక వారసత్వానికి, కళాత్మక సృజనాత్మకతకు మరియు గ్రామీణ ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలిచిన చేనేత రంగాన్ని గౌరవిస్తూ, చేనేత కార్మికుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న భారతదేశమంతటా ఈ దినోత్సవాన్ని ఎంతో వైభవంగా మరియు అధికారికంగా నిర్వహిస్తారని తెలిపారు. సంఘ అభివృద్ధి కీ తొడ్పాటును అందించిన కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షులు మోత్కూర్ నారాయణ, కార్యదర్శి శ్యామ్ సుందర్ పహాడే, సభ్యులు బేతి గంగారాం, మోత్కూర్ సాయిలు, మోత్కూర్ లక్షణ్, విజయ్, జోర్రీగల లక్ష్మి, మోత్కూర్ కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై అదుపుతప్పి టమాట లోడ్ వ్యాన్ బోల్తా




**వెల్దుర్తి, ఆగస్టు 7 (నినాదం):** మాసాయిపేట మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం పరిధిలో జాతీయ రహదారి నేషనల్ హైవే పై గుల్లె ఉండడంవల్ల హైదరాబాద్ నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న టమాట డీసీఎం వ్యాన్ లోడ్ తో వెళ్తుంది గుల్లె ఉండడంవల్ల ఒకే వైపు భారీగా లోడ్ ఉండడంతో అదుపుతప్పి బోల్తా పడింది డీసీఎం డ్రైవర్ క్లీనర్ మేజర్ గాయాలతో ఆసుపత్రికి వెళ్ళినట్లు సమాచారం చూసినవారు తెలిపారు

### చింతలమానేపల్లి కేజీబీవీలో
# ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**చింతలమానేపల్లి, ఆగస్టు 7(నినాదం):** చింతలమానేపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ ఉమెన్ మరియు అసిస్టెంట్ కుక్ పోస్టుల భర్తీకి అర్హులైన చింతలమానేపల్లి మండల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. అసిస్టెంట్ కుక్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించారు. రెండు పోస్టులకు కూడా అభ్యర్థుల వయస్సు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. దరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 8, 2026 నుంచి ప్రారంభమవుతుంది. పూర్తి చేసిన దరఖాస్తులను ఆగస్టు 13, 2026లోపు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (ఖ+దీఎ), చింతల మానేపల్లి కార్యాలయంలో సమర్పించాలి. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, సంబంధిత విద్యార్హత మెమో, బోనాఫైడ్ సర్టిఫికేట్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మరియు పై పత్రాల రెండు సెట్ల జిరాక్స్ కాపీలను జతపరచాలి. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు నిర్ణీత గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని పాఠశాల యాజమాన్యం సూచించింది.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# పెబ్బేరులో రూ.14.82 కోట్ల రైస్‌మిల్లర్ల కుంభకోణం..!

- సీఎంఆర్ ధాన్యం మాయం కేసు నమోదు
- విజిలెన్స్ దాడులతో బట్టబయలైన భారీ స్కాం
- పరారీలో మిల్లు యజమానులు మిల్లుల, ఇళ్లలో పోలీసుల గాలింపు



**పెబ్బేరు, ఆగస్టు 07 (నినాదం):** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ధాన్యం వ్యవహారంలో భారీ కుంభకోణం వెలుగుచూసింది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ.14.82 కోట్లకు పైగా బకాయిలను ఎగవేసినట్లు గుర్తించిన అధికారులు సంబంధిత రైస్ మిల్లు యాజమాన్యంపై కేసు నమోదు చేయించగా, మిల్లు యజమానులు పరారీలోకి వెళ్లినట్లు సమాచారం. ప్రస్తుతం పెబ్బేరు పోలీసులు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అధికారుల వివరాల ప్రకారం... పెబ్బేరు పట్టణ శివారులో జాతీయ రహదారి వెంట ఉన్న సాయి గోపాల్ ఇండోటెక్ రైస్ మిల్లుకు 2022-23 రబీ సీజన్‌లో సీఎంఆర్ కింద 4,806 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించారు. ఈ ధాన్యానికి సంబంధించిన రూ.14,82,76,644లను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు చెల్లించలేదని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, వనపర్తి జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారులు జూలై 27న మిల్లులో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో కేవలం 780 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే నిల్వలో ఉండగా, మిగిలిన 4,021 మెట్రిక్ టన్నుల ధాన్యం గల్లంతైనట్లుగుర్తించారు. ఈ మేరకు పూర్తి నివేదికను జిల్లా సివిల్ సప్లై అధికారులకు సమర్పించారు. నివేదిక ఆధారంగా జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఆంజనేయులు



గురువారం పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మిల్లు వద్ద, యజమానుల నివాసాల వద్ద తనిఖీలు నిర్వహించినప్పటికీ వారు అందుబాటులోకి రాలేదు. కేసు నమోదు విషయంముందుగానే తెలుసుకున్న యాజమాన్యం మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి పరారైనట్లు పోలీసులు భావిస్తున్నారు.

అక్రమాల కోసమే కొత్త రైస్ మిల్లులా..?

పెబ్బేరు మండలంలో కొంతమంది బడా వ్యాపారులు స్థానిక మిల్లర్లతో కుమ్మక్కై సీఎంఆర్ ధాన్యం అక్రమాలకే కొత్త రైస్‌మిల్లులను ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధాన్యం కేటాయింపు విధానంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సుమారు రూ.2 నుంచి రూ.3 కోట్ల పెట్టుబడితో మిల్లులు ఏర్పాటు చేసి, ప్రభుత్వ ధాన్యాన్ని తీసుకుని బియ్యాన్ని సరఫరా చేయకుండా భారీగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు అధికార వర్గాలు అనుమానిస్తున్నాయి. మిల్లులను సీజ్ చేసినా యాజమాన్యాలు పెద్దగా పట్టించుకోకపోవడం, మిల్లు విలువ కంటే అక్రమంగా తరలించిన ధాన్యం విలువ అనేక రెట్లు ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణమని చెబుతున్నారు. చర్యలు లేకపోవడమే అక్రమాలకు ఊతం గత నాలుగేళ్లుగా జిల్లాలో కొంతమంది రైస్‌మిల్లర్లు సీఎంఆర్ వ్యవహారంలో అవకతవకలకు పాల్పడుతున్నప్పటికీ కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే అక్రమాలు పెరిగాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కొన్ని మిల్లులపై కేసులు నమోదైనప్పటికీ పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదని సమాచారం. ప్రతి సీజన్‌లో సీఎంఆర్ ధాన్యం కేటాయింపుకు ముందు తప్పనిసరిగా 10 శాతంబ్యాంకు గ్యారంటీ తీసుకోవాలనే నిబంధన ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు దానిని కచ్చితంగా అమలు చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారుల సహకారంతోనే కొందరు మిల్లర్లు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దర్యాప్తు కొనసాగుతోంది.కేసు నమోదు చేసిన పెబ్బేరు పోలీసులు పరారీలో ఉన్న మిల్లు యజమానుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, సివిల్ సప్లై శాఖలు ఈ వ్యవహారంపై మరింత లోతుగా విచారణ కొనసాగిస్తున్నాయి. దర్యాప్తులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు.

## అంతర్గాంలో ఐదు గంటల విద్యుత్ అంతరాయం..!

### -విద్యుత్ వినియోగదారులకు కీలక ప్రకటన



**అంతర్గాం, ఆగస్టు 07 (నినాదం):** శనివారం 33 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అంతర్గం ఏఈ తెలిపారు. ఈ నిర్వహణ పనుల కారణంగా ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు సంబంధిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వెల్లడించారు. వినియోగదారులకు విజ్ఞప్తి,విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని గృహ, వాణిజ్య, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన పనులను ముందుగానే ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు.

## హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్ట్



**జవహర్ నగర్, ఆగస్టు 7 (నినాదం):** పాత కక్షల నేపథ్యంలో ఒక వ్యక్తిపై ఇనుప రాడ్‌తో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించిన కేసులో ముగ్గురు నిందితులను జవహర్ నగర్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు, ఎస్ఐ రాము, తెలిపిన వివరాల ప్రకారం బాధితుడు ఎం.సుధీర్ కుమార్ (28), గార్డెనర్‌గా పనిచేస్తూ యాప్రాల్‌లోని భగత్ సింగ్ నగర్‌లో నివాసముంటున్నాడు. నిందితుడు సందీప్ కుమార్ అలియాస్ కుట్టన్‌తో సుధీర్ కుమార్‌కు గతంలో వివాదాలు ఉన్నాయి.ఈ నెల 6వ తేదీన మధ్యాహ్నం సమయంలో సుధీర్ కుమార్ తన సోదరుడు దీపక్‌తో కలిసి యాప్రాల్‌లోని ఆదిత్య వైన్స్ వద్ద ఉన్నాడు. ఆ విషయాన్ని నిందితుడు సందీప్ కుమార్ స్నేహితులైన ఎస్. వివేక్, వి. సుమిత్ రాఘవన్ గమనించి సందీప్‌కు సమాచారం అందించారు. వెంటనే సందీప్ కుమార్ ఇనుప రాడ్‌తో అక్కడికి చేరుకుని, సుధీర్ కుమార్‌ను చంపాలనే ఉద్దేశంతో అతని తలపై పదేపదే కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. ఈ నేరంలో మిగతా ఇద్దరు కూడా అతనికి సహకరించారు.నిందితుల అరెస్ట్ గాయపడిన సుధీర్ కుమార్‌ను సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా, జవహర్ నగర్ పోలీసులు ఆస్పత్రిలో అతని వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఆర్ . నెం . 1127/2026, యూ /సెక్షన్ 109(1) ఆర్ /డబ్ల్యు 3(5) బీ ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి, సబ్-ఇన్స్పెక్టర్ బి. రాము దర్యాప్తు చేపట్టారు.నిందితులు పరారవుతుండగా ఆగస్టు 06/07 రాత్రి యాప్రాల్ ఎక్స్ రోడ్స్ వద్ద జవహర్ నగర్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. నిందితుల సమాచారం మేరకు సంఘటనా స్థలం పక్కన దాచిపెట్టిన 30 అంగుళాల పొడవున్న ఇనుప రాడ్‌ను కేసు ఆధారంగా సిసిటివి ఫుటేజ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:ఏ -1: సందీప్ కుమార్ అలియాస్ కుట్టన్ (27), వృత్తి: డ్రైవర్, నివాసం: యాప్రాల్ ఏ -2: ఎస్. వివేక్ (38), వృత్తి: వెల్డింగ్ వ్యాపారం, నివాసం: యాప్రాల్ఏ -3: వి. సుమిత్ రాఘవన్ (26), వృత్తి: టాటూ వ్యాపారం, నివాసం: యాప్రాల్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జవహర్ నగర్ సీఐ ఎస్. సైదులు, ఎస్ఐ బి. రాము వారి సిబ్బంది సమర్థవంతంగా వ్యవహరించి నిందితులను అరెస్ట్ చేసినట్లు జవహర్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చక్రపాణి తెలిపారు.

## సురక్షిత తాగునీటిని అందించడమే లక్ష్యం

**జవహర్ నగర్, ఆగస్టు 7 (నినాదం):** సురక్షిత తాగునీటిని ప్రజలకు అందించడమే తమ లక్ష్యం అని నీటి రంగులో స్వల్ప మార్పు కనిపిస్తుందని ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జవహర్ నగర్ జలమండలి మేనేజర్ సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. తాగునీటివి తప్పనిసరిగా మరిగించి తాగాలని జాగ్రత్తలు పాటించడంతోనే వ్యాధులను నివారించవచ్చునని తెలిపారు. తాగునీటిని వృధా చేయవద్దని నల్లాలకు యాపులు బిగించాలని ఏదైనా ఫిర్యాదులు ఉంటే జలమండలి లైన్మెన్ ను సంప్రదించాలని కోరారు నీటిని ఆదా చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రతి చుక్క నీటిని విలువైన వనరుగా భావించి సంరక్షిద్దామని విజ్ఞప్తి చేశారు.

## తాడిచెర్ల టూ నాగులమ్మ రహదారి..

### -ప్రయాణమా? ప్రాణాలతో చెలగాటమా?



**మల్హార్ ఆగస్ట్ 07 (నినాదం):** మల్హార్ మండలంలోని తాడిచెర్ల నుంచి నాగులమ్మ వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు తరచూ అదుపుతప్పి పడిపోతుండగా, వర్షాల కారణంగా గుంతలు మరింత ప్రమాదకరంగా మారాయి.ప్రజల నుంచి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా, వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## ఆలేరు విద్యుత్ కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ ధర్నా




**ఆలేరు, ఆగస్టు 7(నినాదం):** రైతులకు వ్యవసాయ అవసరాల కోసం నిరంతరాయంగా 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు విద్యుత్ కార్యాలయం (ఏడీఈ కార్యాలయం) ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో ప్రభుత్వం విద్యుత్ కోతలు విధించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందక పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 24 గంటల ఉచిత విద్యుత్ హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతులు రాత్రింబవళ్లు పొలాల వద్దే గడపాల్సి వస్తోందని, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు దెబ్బతిన్నప్పుడు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మామిడాల సోమయ్య, ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, చిరబోయిన రాజయ్య, సహాయ కార్యదర్శి మామిడాల బాలమల్లేష్, తమ్మడి అంజయ్య, కొమురయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి పద్మ సుదర్శన్, మేకల వెంకటేష్, నరేష్, మాసయ్య పాల్గొన్నారు.

## కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో బదిలీపై వెళ్తున్న సిబ్బందికి ఘన వీడ్కోలు



**ఆమనగల్లు,ఆగస్టు 06(నినాదం):** కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఏడుగురు సిబ్బందికి ఘనంగా వీడ్కోలు పలికారు. హెడ్ కానిస్టేబుల్స్ నాగరాజు, రాములుతో పాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లకు స్టేషన్ ఆవరణలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది చేసిన సేవలను కొనియాడుతూ, కొత్త స్థానాల్లో కూడా ఇదే అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దూరం



**తొగుట ఆగస్టు 7 ( నినాదం ):** చందాపూర్ గ్రామ సర్పంచ్ చందా లావణ్య,స్వామి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధులు ప్రబలకుండా చూసుకోవచ్చునని సర్పంచ్ అన్నారు సర్పంచ్ మాట్లాడుతూ డ్రై డే ఫ్రైడే పరిశుభ్రత కార్యక్రమంలో చందాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది ఇంటి చుట్టూ నిల్వ నీటిని తొలగించి దోమల నివారణ చర్యలు చేపట్టామని. మలేరియా. డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ సెక్రటరీ మహేశ్వరి, సి ఏ స్వర్ణలత, ఆశా వర్కర్, రాజకళ అంగన్వాడి టీచర్ జ్యోతిర్మయి, గ్రామ పాలకవర్గం మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత



**అమీన్పూర్, ఆగస్ట్ 7,(నినాదం):** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని..ప్రజా సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బీరంగూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రూ.8.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన కాలనీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను దశలవారీగా అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుంటూ అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యే జీఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అమీన్పూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, డి ఈ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కృష్ణ, మల్లేష్, గోపాల్, బాశెట్టి కృష్ణ, తులసి రెడ్డి, జగదీష్, దాసు, మల్లేష్, శ్రీనివాసరెడ్డి, సునీత, శ్రీకాంత్, గోవింద్, జ్ఞానేశ్వర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరబిందో పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు



**ఆమనగల్లు, ఆగస్టు 7(నినాదం):** ఆమనగల్ పట్టణంలోని స్థానిక అరబిందో పాఠశాలలో ఆషాఢ మాసం సందర్భంగా విద్యార్థినులతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు బోనాలతో సందడి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థి నులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ సంస్కృతిని ప్రతిబిం బించేలా సాగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## స్వయం సహాయక సంఘాల సభ్యులను...

## కమ్యూనిటీ సేఫ్టీ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**జవహర్ నగర్, ఆగస్టు 7 (నినాదం):** స్వయం సహాయక సంఘాల సభ్యులకు కమ్యూనిటీ సేఫ్టీ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడమే పోలీసుల ప్రధాన ధ్యేయమని అడిషనల్ డీసీపీ ఎన్. నరసింహారెడ్డి పేర్కొన్నారు. పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి సూచనతో శుక్రవారం సహచరి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ ఎం నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళలు పిల్లల వృద్ధులు భద్రత నేరాల నివారణ ట్రాఫిక్ భద్రత సైబర్ భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి పోలీస్ ప్రజల భాగస్వామ్యాన్ని బలోపితం చేయడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చట్టం అనేది సమాజంలో శాంతిభద్రత న్యాయం క్రమశిక్షణ నెలకొల్పేందుకు ప్రభుత్వం రూపొందించిన నియమావళి అన్నారు. చట్టం దృష్టిలో ప్రతి పౌరుడు సామానుడు చట్టానికి కులం మతం వర్గం లింగం ఆర్థిక బేధం లేవని తెలిపారు. ప్రతి వ్యక్తికి చట్టం పట్ల సమానమైన నియమాలు వర్తిస్తాయని తెలిపారు. 2024 నుండి అమలులోకి వచ్చిన భారతీయ నూతన క్రిమినల్ చట్టాలు దేశంలోని న్యాయవ్యవస్థను మరింత ఆధునికంగా పారదర్శకంగా సమర్థవంతంగా మార్చే లక్ష్యంతో రూపొందించబడ్డాయి తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్ అనేది ప్రజలకు చట్టపరమైన రక్షణ భద్రత న్యాయం అందించే ప్రభుత్వ సంస్థ అని భారత రాజ్యాంగం భారత న్యాయ సంహిత భారత నాగరిక సురక్ష సంహిత భారతీయ సాక్షి అదినీయం ఇతర చట్టాల ప్రకారం పోలీస్ స్టేషన్ పోలీసులు తమ విధులను నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రజలకు పోలీస్ సేవలపై అవగాహన కల్పించే హక్కు ఉంది.

## భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు

### క్షిపణి సాంకేతికపై ప్రత్యక్ష అవగాహన



**పటాన్చెరు, ఆగస్టు 07 (నినాదం):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (ఏఐడీఎస్) విభాగాల విద్యార్థులు, భారతదేశంలోని ప్రముఖ రక్షణ ఉత్పాదక సంస్థలలో ఒకటైన భానూరులోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)ను సందర్శించి, భారతదేశపు అధునాతన క్షిపణి సాంకేతికతపై ప్రత్యక్ష అవగాహనతో పాటు విలువైన పారిశ్రామిక అనుభవాన్ని పొందారు. ఈ పర్యటన సందర్భంగా, విద్యార్థులు ఆధునిక క్షిపణి సాంకేతికతలపై ఒక విజ్ఞానదాయక సదస్సులో పాల్గొన్నారు. అలాగే వారికి మిలన్, కొంకుర్స్, ఇన్వర్, కొంకుర్స్-ఎం వంటి ట్యాంక్ విధ్వంసక గైడెడ్ క్షిపణి వ్యవస్థల గురించి బీడీఎల్ అధికారులు పరిచయం చేశారు. అంతే కాకుండా, ఆస్ట్రా గగనతల క్షిపణి, దానిని ఎస్.యూ-30, మిరాజ్ యుద్ధ విమానాలలో అనుసంధానించడం గురించి తెలుసుకునే అవకాశం కూడా వారికి లభించింది. గీతం విద్యార్థి బృందం బీడీఎల్ లోని ప్రెసిషన్ మ్యానుఫ్యాక్చరింగ్ విభాగాన్ని పర్యటించి, అక్కడ అత్యంత కచ్చితత్వంతో కూడిన సీ.ఎన్.సీ. మెషిన్లు, కీలకమైన క్షిపణి భాగాల ఉత్పత్తిని ప్రత్యక్షంగా పరిశీలించారు. కొంకుర్స్ క్షిపణి లాంచర్ వ్యవస్థ ప్రత్యక్ష ప్రదర్శన, క్షిపణి అసెంబ్లీ విభాగాన్ని సందర్శించడం ద్వారా, అధునాతన క్షిపణి వ్యవస్థల తుది అసెంబ్లీ, మోహరింపు యంత్రాంగాల గురించి విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగింది. రక్షణ ఇంజనీరింగ్, ప్రెసిషన్ మ్యాను ప్యాక్చరింగ్, ఆటోమేషన్, స్వదేశీ సాంకేతిక ఆవిష్కరణలపై విద్యార్థుల అవగాహనను గణనీయంగా పెంచింది. అదే సమయంలో, తరగతి గది అభ్యాసాన్ని పారిశ్రామిక అనుభవంతో అనుసంధానించడం ప్రాముఖ్యతను కూడా ఇది నొక్కి చెప్పింది. గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ సమన్వయంతో జరిగిన ఈ పారిశ్రామిక పర్యటన, 30 మంది విద్యార్థులు, ఐదుగురు అధ్యాపకులకు భారతదేశపు స్వదేశీ క్షిపణి ఉత్పాదక సాంకేతికతలు, అధునాతన రక్షణ ఉత్పత్తి వ్యవస్థలను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించింది. గీతం విద్యార్థి బృందాన్ని బీడీఎల్ మానవ వనరుల విభాగాధిపతి గంగయ్య స్వాగతించగా, అదే విభాగానికి చెందిన శిక్షణాధికారి నందని, ఇతర అధికారులు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి బీడీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) నాగేశ్వరరావు, దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో క్రమశిక్షణ, సమష్టి కృషి, సాంకేతిక నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.